



epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

సంపుటి : 19 సంచిక : 143 | 16-08-2026 ఆదివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00

2 లో..

## దేశ భవిష్యత్ ప్రగతికి సరికొత్త

# దిశానిర్దేశం

ఆయా రంగాల్లో స్వయం సమృద్ధితో వికసిత భారత్ సాధ్యం

ఆర్థిక,సామాజిక ఎదుగుదలకు చోదకశక్తి కావడం తథ్యం

సప్తధార సందేశం ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ

భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా ప్రధాని నరేంద్ర మోడీ చేసిన ప్రసంగం దేశ భవిష్యత్తు ప్రగతికి సరికొత్త దిశానిర్దేశం చేసింది. 2047 నాటికి 'వికసిత్ భారత్', స్వయంసమృద్ధి సాధించడమే లక్ష్యంగా, దేశాన్ని నడిపించే ఏడు ప్రాథమిక శక్తులను 'సప్తధార' పేరుతో ఆయన ఆవిష్కరించారు. ఈ ఏడు రంగాలు భారతదేశ రాబోయే ఆర్థిక, సామాజిక ఎదుగుదలకు చోదక శక్తులుగా నిలుస్తాయని పేర్కొన్నారు.

మొదటి ధార మాన్యుఫ్యాక్చరింగ్. దేశ తదుపరి వృద్ధి దశకు మాన్యుఫ్యాక్చరింగ్ బలమైన పునాదిగా మోడీ అభివర్ణించారు. కేవలం చిన్న విడిభాగాల తయారీకే పరిమితం కాకుండా సంపూర్ణ ఉత్పత్తుల తయారీపై భారత్ దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ప్రపంచ సరఫరా వ్యవస్థలో భారత్‌ను ఒక కీలక భాగస్వామిగా నిలబెట్టేందుకు ధర, నాణ్యత, విస్తృత స్థాయి ఉత్పత్తి అనే మూడు అంశాలపై తయారీదారులు దృష్టి పెట్టాలని సూచించారు.



వార్త 2లో

## కీలక బాధ్యతగా ఉద్యోగ

# నియామకాలు

ఇప్పటికే 72 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ

గ్రూప్ పరీక్షలను సమర్థంగా నిర్వహించాం

త్వరలోనే ఇంటర్‌నేషనల్ స్పోర్ట్స్ నిర్వహణ

ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచాం

తెలంగాణ రైజింగ్-2047' దిశగా అడుగులు వేస్తున్నాం

గోల్కొండ కోట నుంచి ప్రజలనుద్దేశించి సిఎం ప్రసంగం

ఉద్యోగ నియామకాలను ప్రభుత్వం అత్యంత కీలక బాధ్యతగా తీసుకుందని, ఇప్పటి వరకు 72 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను పూర్తి చేశామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. గ్రూప్1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4, మెగా డీఎస్సీ నియామకాలను విజయవంతంగా నిర్వహించి నియామక పత్రాలు అందించామని తెలిపారు. యువతకు నైపుణ్యం, ఉద్యోగాలు కల్పించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా ఐటీఐలు, పాలిటెక్నిక్ కళాశాలలను అప్‌గ్రేడ్ చేస్తున్నామని వివరించారు.

వార్త 2లో



## దేశంలో ఎక్కడా సన్నబియ్యం

# పంపిణీ లేదు

89 లక్షల కార్డులను 2.80 కోట్లకు చేర్చాం

బిఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారాలు మానాలు

సంగారెడ్డి సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

తెలంగాణలో ఇస్తున్నట్టు దేశంలో ఎక్కాడా కూడా సన్నబియ్యం పంపిణీ జరగడం లేదని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సంగారెడ్డిలో నిర్వహించిన కొత్త స్మార్ట్ కార్డుల పంపిణీ మంత్రి మాట్లాడుతూ.. 3.42 కోట్ల మందికి రూ.14800 కోట్లతో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు.



2

## సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలు

ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సరిగ్గా లేక పంటల సాగుకు ఇబ్బందులు ఏర్పడ్డాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా గోదావరి జలాలు.. సాగర్ ఆయకట్టుకు భరోసాగా మారిందన్నారు. మారేళ్లపాడు ఎత్తిపోతల పథకాన్ని నెలాఖరులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## ప్రత్యేక ఆకర్షణగా మోడీ వస్త్రధారణ

### బాందనీ తలపాగాతో అకట్టుకున్న ప్రధాని

న్యూఢిల్లీ,

80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎరుపు రంగుతో కూడిన సాంప్రదాయ రాజస్థానీ 'బాంధనీ' తలపాగాను ధరించి ఆకట్టుకున్నారు. ఈ తలపాగాకు జతగా తెల్లటి కుర్తా, చాక్లెట్ గోధుమరంగు వెస్ట్‌కోట్ జాకెట్ ధరించారు. దేశభక్తిని చాటేలా జేబులో జాతీయ జెండా రంగులైన కాషాయం, తెలుపు, ఆకుపచ్చతో కూడిన 'పాకెట్ స్క్వేర్'ను ప్రత్యేకంగా అలంకరించుకున్నారు. రాజస్థాన్, గుజరాత్‌లో బాంధనీ వస్త్ర కళకు ప్రత్యేక గుర్తింపు ఉంది. చిన్న చిన్న వస్త్రాలను దారంతో కట్టి (టై-అండ్-డై) రంగులు అద్దే విధానంలో ఈ డిజైన్లు రూపొందుతాయి. ఆ దారాలు తొలగించిన తర్వాత వస్త్రంపై చుక్కలు, ఆకృతులు కనిపిస్తాయి. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మోదీ ధరించే తలపాగాలు ఏటా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. 2025లో ఆయన కాషాయ తలపాగా, తెల్లటి కుర్తాతో ఆకట్టుకున్న సంగతి తెలిసిందే.



## ప్రజల అవసరాలు గుర్తించి

# సంక్షేమ పాలన

అన్ని వర్గాలకు న్యాయం చేయడం కోసం కృషి

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో డిప్యూటీ సిఎం భట్టి



2

తెలంగాణ ప్రజల అవసరాలే పరమావధిగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ పాలనలో మహిళలు, విద్యార్థులు, రైతులు సహా అన్ని వర్గాలకూ సంక్షేమం అందుతోందని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ సీఎం భట్టి ముఖ్య అతిథిగా హాజరై లబ్దిదారులకు కార్డులు అందజేశారు.

## ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడి

### పాడైన ఆహార పదార్థాల తయారీ గుర్తింపు

రంగారెడ్డి,

:కల్తీ ఆహార తయారీ కేంద్రంపై హెచ్‌ఫాస్ట్, జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ, టాస్క్‌ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా దాడులు చేశారు. జిల్లాలోని బొంగుళూర్‌లో ఫుడ్ ప్రొడక్ట్స్‌పై జరిపిన తనిఖీల్లో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. గడువు ముగిసిన ముడిసరుకులతో ఆహార పదార్థాలను తయారు చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. లేబుల్స్ లేని రసాయన సువాసన ద్రవ్యాలతో నాసిరకం ఆహారాన్ని తయారు చేస్తున్నట్టు తేలింది. నిర్వాహకులు అత్యంత అపరిశుభ్ర వాతావరణంలో ఆహార పదార్థాలను తయారీ చేస్తున్నట్లు అధికారుల దాడుల్లో బయటపడింది. వ్యాపారంలో లాభాలు రాకపోవడంతో ఈజీ మనీ కోసం అక్రమంగా నాణ్యత లేని ఆహారపదార్థాల తయారీకి ప్లాన్ చేసినట్లు గుర్తించిన అధికారులు.. తనిఖీల అనంతరం యజమాని మహ్మద్ ఖాలీద్, మేనేజర్ సంతోష్ కుమార్‌ను అరెస్ట్ చేశారు. ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడుల్లో దాదాపు 4.07 లక్షల విలువైన ఆహార పదార్థాలు, ముడిసరుకును స్వాధీనం చేసుకున్నారు. అధికారులు.. నిందితులపై ఆదిభట్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

# దేశ భవిష్యత్ ప్రగతికి సరికొత్త దిశానిర్దేశం

## కీలక బాధ్యతగా ఉద్యోగ నియామకాలు

ఇప్పటికే 72 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ

గ్రూప్ పరీక్షలను సమర్థంగా నిర్వహించాం

త్వరలోనే ఇంటర్‌నేషనల్ స్పోర్ట్స్ నిర్వహణ

ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచాం

తెలంగాణ రైజింగ్-2047' దిశగా అడుగులు వేస్తున్నాం

గోల్కొండ కోట నుంచి ప్రజలనుద్దేశించి సీఎం రేవంత్ ప్రసంగం





హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ఉద్యోగ నియామకాలను ప్రభుత్వం అత్యంత కీలక బాధ్యతగా తీసుకుందని, ఇప్పటి వరకు 72 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను పూర్తి చేశామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. గ్రూప్1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4, మెగా డీఎస్సీ నియామకాలను విజయవంతంగా నిర్వహించి నియామక పత్రాలు అందించామని తెలిపారు. యువతకు నైపుణ్యం, ఉద్యోగాలు కల్పించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా ఐటీఐలు, పాలిటెక్నిక్ కళాశాలలను అప్‌గ్రేడ్ చేస్తున్నామని వివరించారు. గచ్చిబౌలి స్పోర్ట్స్ అకాడమీ, యంగ్ ఇండియా డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ అండ్ స్కిల్లింగ్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని, త్వరలోనే తెలంగాణ వేదికగా యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ 2026 నిర్వహించ బోతున్నామని చెప్పారు. గోల్కొండకోటలో త్రివర్ణ పతాకం ఎగురవేసిన సిఎం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. వైద్యరంగంలో ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని, నిమ్స్‌లో 2,000 పడకల నూతన ఆసుపత్రి నిర్మాణంతో పాటు వరంగల్, సనత్‌నగర్, అల్వాల్, ఎల్బీనగర్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు నిర్మిస్తున్నామని తెలిపారు. కొత్తగా 8 మెడికల్ కళాశాలలు, 16 నర్సింగ్ కళాశాలలు, 28 పారామెడికల్ కళాశాలలను అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. దక్షిణ భారతదేశంలోనే తొలి కిడ్నీ ట్రాన్స్‌ఎ÷-లాంటేషన్ సెంటర్ నిర్వహణ ఇందుకు నిదర్శనమని, ఇప్పటి వరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 5.18 లక్షల మందికి రూ.2,526 కోట్ల సాయం అందించామని వివరించారు. శాంతిభద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీసులకు సరికొత్త సాంకేతికత, వనరులను అందిస్తున్నామని సీఎం చెప్పారు. సైబర్ నేరాలు, ఆహార కల్తీని ఎదుర్కొనేందుకు డ్రగ్స్ కంట్రోల్, సైబర్, ఆహార కల్తీ నియంత్రణ లను ఒకే గొడుగు కిందకు తీసుకువస్తున్నామని తెలిపారు. ఓఆర్‌ఆర్‌పై ప్రమాదాలు తగ్గించేందుకు హైవే ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సెంటర్లు, మహిళల భద్రతకు షీ టీమ్స్, పిల్లల అనుకూల న్యాయస్థానాల ఏర్పాటులో తెలంగాణ ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఉద్యోగుల సంక్షేమం పట్ల శ్రద్ధతో నిర్ణయాలు తీసుకుంటున్నా మని, పీఆర్‌సీ, పెన్షన్లు, ఎంఎ÷-లాయీస్ హెల్త్ స్కీమ్ వంటివి అమలు చేస్తున్నామని తెలిపారు. 36 సచివాలయ శాఖల్లో 100 శాతం ఈ-ఆఫీస్ అమలు చేశామని, ఈ నెల 17వ తేదీ నుండి అన్ని ఎంపీడీవో కార్యాలయాల్లో 'ప్రజావాణి' ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు రీజనల్ రింగ్ రోడ్డు, మెట్రో రెండో దశ, మూసీ పునరుజ్జీవనం, చెరువుల పరిరక్షణకు 'హైడ్రా' ఏర్పాటు వంటి చర్యలు చేపడుతున్నామని సీఎం వివరించారు. పారిశ్రామికంగా టి-ఐడియా ద్వారా రూ.1.29 లక్షల కోట్ల పెట్టుబడులు, తెలంగాణ గ్లోబల్ ఏఐ సమ్మిట్ ద్వారా రూ.5.75 లక్షల కోట్ల ఒప్పందాలు సాధించామని, 2025-26లో ఐటీ ఎగుమతులు రూ.3.97 లక్షల కోట్లకు చేరాయని వెల్లడించారు. తొలి సమగ్ర టూరిజం పాలసీ 2025 తీసుకువచ్చామని, సమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మార్చాలనే సంకల్పంతో 'తెలంగాణ రైజింగ్-2047' దిశగా అడుగులు వేస్తున్నామని, అందరి సహకారంతో రాష్ట్ర అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తామని సీఎం ప్రసంగాన్ని ముగించారు.

## ఆయా రంగాల్లో స్వయంసమృద్ధితో వికసిత భారత్ సాధ్యం

ఆర్థిక,సామాజిక ఎదుగుదలకు చోదకశక్తి కావడం తథ్యం

సప్తధార సందేశం ఇచ్చిన ప్రధాని నరేద్ర మోడీ

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి





భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా ప్రధాని నరేంద్ర మోడీ చేసిన ప్రసంగం దేశ భవిష్యత్తు ప్రగతికి సరికొత్త దిశానిర్దేశం చేసింది. 2047 నాటికి 'వికసిత్ భారత్', స్వయంసమృద్ధి సాధించడమే లక్ష్యంగా, దేశాన్ని నడిపించే ఏడు ప్రాథమిక శక్తులను 'సప్తధార' పేరుతో ఆయన ఆవిష్కరించారు. ఈ ఏడు రంగాలు భారతదేశ రాబోయే ఆర్థిక, సామాజిక ఎదుగుదలకు చోదక శక్తులుగా నిలుస్తాయని పేర్కొన్నారు. మొదటి ధార మాన్యుఫ్యాక్చరింగ్. దేశ తదుపరి వృద్ధి దశకు మాన్యుఫ్యాక్చరింగ్ బలమైన పునాదిగా మోడీ అభివర్ణించారు. కేవలం చిన్న విడిభాగాల తయారీకే పరిమితం కాకుండా సంపూర్ణ ఉత్పత్తుల తయారీపై భారత్ దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ప్రపంచ సరఫరా వ్యవస్థలో భారత్‌ను ఒక కీలక భాగస్వామిగా నిలబెట్టేందుకు ధర, నాణ్యత, విస్తృత స్థాయి ఉత్పత్తి అనే మూడు అంశాలపై తయారీదారులు దృష్టి పెట్టాలని సూచించారు. మన ఉత్పత్తులకు ఆకర్షణీయమైన ప్యాకేజింగ్, ఖచ్చితత్వంతో కూడిన నాణ్యత ఐడెంటిటీగా మారాలని చెప్పారు. సప్తధారలో రెండవది వ్యవసాయం, ఆహార భద్రత. దేశ అభివృద్ధి ప్రయాణంలో వ్యవసాయ రంగ ప్రాధాన్యతను నొక్కి చెప్పిన ప్రధాని, ఆర్థిక వృద్ధిలో ఆహార ఉత్పత్తి, వ్యవసాయం ఎప్పటికీ కేంద్రబిందువులుగా ఉంటాయని స్పష్టం చేశారు. సుదీర్ఘకాల ఆహార భద్రతను నిర్ధారించడానికి వ్యవసాయరంగాన్ని బలోపేతంచేసి, ఉత్పాద కతను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. సాంకేతికత, ఆవిష్కరణలు మూడవ ధారగా అభివర్ణించారు. ప్రపంచం డేటాసెంటర్లు, రోబోటిక్స్, సరికొత్త సాంకేతికతల యుగంలోకి అడుగు పెడుతోందని, ఈ రంగాల్లో భారత్ గ్లోబల్ హబ్‌గా మారాలని పిలుపునిచ్చారు. యుపిఐ విజయం ద్వారా భారత్ తన సాంకేతిక సామర్థ్యాన్ని ఇప్పటికే ప్రపంచానికి నిరూపించిందని, ఇప్పుడు మరింత పెద్ద లక్ష్యాలను నిర్దేశించు కోవాలని చెప్పారు. అలాగే నెక్స్ట్-జెన్ టెలికమ్యూనికేషన్‌ను వేగవంతం చేస్తూ, స్వదేశీ 6ఉ సాంకేతికతను దేశంలోని మూలమూలకూ తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. నాల్గవ ధారగా మౌలిక వసతులు, 'గతి శక్తి' ద్వారా అనుసంధానాన్ని పెంచడంపై మాట్లాడారు. వ్యాపారాన్ని విస్తరించడానికి, ల్యాజిస్టిక్స్ మెరుగు పరచడానికి, వాణిజ్యాన్ని ప్రోత్సహించడానికి రోడ్లు, హైవేలు, ఎక్స్‌ప్రెస్‌వేల అభివృద్ధి అత్యంత కీలకమని, వాటికి నిరంతరం ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ఈ వేగవంతమైన కనెక్టివిటీ సరికొత్త ఆర్థిక అవకాశాలను తెరుస్తుందన్నారు. ఐదవ ధారగా 'రక్షా శక్తి' నిలిచింది. రక్షణ రంగంలో దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి, స్వదేశీ తయారీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా డ్రోన్లు, కౌంటర్ డ్రోన్ సిస్టమ్స్ వంటి అత్యాధునిక సైనిక సాంకేతికతలపై ఎక్కువ పెట్టుబడులు పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. దేశద్రోహ భద్రతను గట్టిగా ఉంచడానికి ఆత్మనిర్భర్ రక్షణ రంగం ఎంతో అత్యవసరమని తెలిపారు. ఆరవ ధారగా హరిత ఇంధనాన్ని (గ్రీన్ ఎనర్జీ) ప్రధాని గుర్తించారు. పర్యావరణ పరిరక్షణను కాపాడుతూనే భవిష్యత్తు ఇంధన అవసరాలను తీర్చుకోవడానికి క్లీన్ ఎనర్జీ సాంకేతికతల్లో ఆవిష్కరణలు చాలా ముఖ్యం అని చెప్పారు. పునరుత్పాదక ఇంధన రంగాన్ని విస్తరించడానికి, స్వచ్ఛమైన ఇంధన వనరుల వైపు వేగంగా అడుగులు వేయడానికి కృషి చేయాలన్నారు. చివరగా ఏడవ ధారగా భారతదేశం 'సాఫ్ట్ పవర్'ను ప్రధాని ఆవిష్కరించారు. భారత్ సాంస్కృతిక ప్రభావం సరిహద్దులు దాటి విస్తరించిందని చెబుతూ.. యోగా, హస్తకళలు, సినిమాలు, యానిమేషన్, గేమింగ్, డిజిటల్ కంటెంట్, క్రియేటివ్ రంగాలు భారత సాఫ్ట్ పవర్‌కు ప్రధాన స్తంభాలని వెల్లడించారు. భారతదేశ పర్యాటక రంగానికి భారీ అవకాశాలు ఉన్నాయని, విదేశీ పర్యాటకులను ఆకర్షించేందుకు మరింత కృషి చేయాలని కోరారు. జాతీయ పార్కులు, సాంస్కృతిక విశేషాలు, వినోద పరిశ్రమ, వేగంగా విస్తరిస్తున్న 'కాన్సర్ట్ ఎకానమీ' పర్యాటకాన్ని బలోపేతం చేయడానికి, భారత్ గొప్ప వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పడానికి అద్భుతమైన వేదికలని మోడీ స్పష్టం చేశారు. ఈ సప్తధార సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా, 2047 నాటికి దేశాన్ని సంపూర్ణ స్వయంసమృద్ధి కలిగిన వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

## దేశంలో ఎక్కడా సన్నబియ్యం పంపిణీ లేదు

89 లక్షల కార్డులను 2.80 కోట్లకు చేర్చాం

బిఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారాలు మానాలు

సంగారెడ్డి సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

సంగారెడ్డి, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణలో ఇస్తున్నట్టు దేశంలో ఎక్కాడా కూడా సన్నబియ్యం పంపిణీ జరగడం లేదని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సంగారెడ్డిలో నిర్వహించిన కొత్త స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. 3.42 కోట్ల మందికి రూ.14800 కోట్లతో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో 89 లక్షల రేషన్ కార్డులు ఉంటే.. వాటిని 2.80 కోట్లకు పెంచామని తెలిపారు. రేషన్ కార్డుల మంజూరు.. నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పార్టీలోని నేతలు పదే పదే అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. మేడిగడ్డ, సుందిళ్ల నుంచి చుక్క నీరు తీసుకోకుండా దేశంలోనే ఎక్కువ ధాన్యాన్ని తెలంగాణలో పండించామన్నారు. వరి కొనుగోళ్లలో రూ.90 వేల కోట్లు.. రైతుల ఖాతాల్లో వేశామని అన్నారు. ఈరోజు సంగారెడ్డి చరిత్రలోనే కాదు, తెలంగాణ చరిత్రలోనే ప్రత్యేకమైన రోజుగా నిలిచిపోనుందన్నారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు రేషన్ కార్డులు ఇవ్వలేదని మంత్రి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నిరుపేదలకు రేషన్ కార్డుల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిందని వెల్లడించారు. కొత్తగా 16 లక్షల మందికి రేషన్ కార్డులు ఇచ్చామని అన్నారు. ఃఖా హయాంలో రేషన్ కింద దొడ్డు బియ్యం ఇచ్చారని.. అప్పుడు ఆ బియ్యాన్ని ఎవరూ తినకుండా కిలో రూ.10కి అమ్ముకునే వారని తెలిపారు. కాంగ్రెస్ వచ్చాక సన్న వడ్లకి రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేసి వాటినే పంపిణీ చేస్తున్నామని చెప్పారు. నాణ్యత ఉన్న సన్న బియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ రోజు చరిత్రలో పండుగలా గుర్తుండిపోతుంది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత వచ్చిన ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 16 లక్షల కొత్త కార్డులు ఇచ్చాం. గతంలో రేషన్‌లో దొడ్డు బియ్యం వచ్చేవి. ఆ బియ్యాన్ని 80 శాతం మంది తినేవారు కాదు.

## ప్రజల అవసరాలు గుర్తించి సంక్షేమ పాలన

అన్ని వర్గాలకు న్యాయం చేయడం కోసం కృషి

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో డిప్యూటి సిఎం భట్టి

ఖమ్మం, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ ప్రజల అవసరాలే పరమావధిగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ పాలనలో మహిళలు, విద్యార్థులు, రైతులు సహా అన్ని వర్గాలకూ సంక్షేమం అందుతోందని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ సీఎం భట్టి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీ విషయంలో కాలయాపన చేసిందని విమర్శించారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో నకిలీలను పూర్తిగా అరికట్టేందుకు ఈ కొత్త స్మార్ట్ కార్డులలో ఎన్క్రిప్టెడ్ క్యూఆర్ కోడ్, ప్రత్యేక హోలోగ్రామ్, వాటర్ మార్క్, యూవీ లోగో సహా 9 రకాల పటిష్టమైన భద్రతా ఫీచర్లను పొందుపరిచామని భట్టి అన్నారు. ఈ-పాస్ యంత్రాలతో బయోమెట్రిక్ విధానాన్ని అనుసంధానించి రేషన్ పంపిణీలో నూరు శాతం పారదర్శకతను తీసుకువస్తున్నామన్నారు. ఃూష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా 3.42 కోట్ల మందికి నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నాం.

## సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలు

రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా విడుదల

ఎమ్మెల్యే పాయంతో కలసి విడుదల చేసిన మంత్రి తుమ్మల


భద్రాద్రి కొత్తగూడెం, అక్షరకలం ప్రతినిధి

ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సరిగ్గా లేక పంటల సాగుకు ఇబ్బందులు ఏర్పడ్డాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా గోదావరి జలాలు.. సాగర్ ఆయకట్టుకు భరోసాగా మారిందన్నారు. మారేళ్లపాడు ఎత్తిపోతల పథకాన్ని నెలాఖరులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నీళ్ల దగ్గర రాజకీయాలు చేస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. రాజీవ్ లింక్ కెనాల్‌కు గోదావరి జలాలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విడుదల చేశారు. శనివారం అశ్వాపురం మండలం సీతారామ పంప్ హౌస్ వద్ద మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.. మోటార్ స్విచ్ ఆన్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతులు ఎవరూ కూడా దిగులు పడొద్దని.. మీ భూముల్లో పైప్‌లైన్ వేసిన మరలా పూడ్చి ఇస్తామని మంత్రి చెప్పారు. యధావిధిగా మళ్లీ వ్యవసాయం చేసుకోవచ్చని అన్నారు. పినపాకకి నీళ్లు ఇవ్వకుండా ఖమ్మంకి తీసుకెళ్లటం బాధగా ఉందన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా.. ఎవరు ఎటువంటి రాజకీయాలు చేసినా నెలాఖరుకు మారేళ్లపాడు ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

## అల్ ఇండియన్ సీనియర్ సొసైటీ 80వా జెండా వందనము

అక్షరకలం నల్లగొండ

ఈ రోజు అల్ ఇండియన్ మ్యారేజ్ బ్యూరో స్. మీటియేటర్స్ వెల్ ఫేర్ అశోశేషన్ రాష్ట్ర ప్రధాన కార్యాలయం లో 80.వా స్వతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి షామాల నాగసేన రెడ్డి హైకోర్టు నాయావాది. ప్రముఖ పత్రిక సంపాదికులు. పర్యావరణ ఉద్యమ నాయకులు. చారుమతి చేల్డ్ కేర్ నిర్వాహకులు ముఖ్య అధితులుగా సంస్థ అధక్షురాలు కోట్ల సునీత దేవి జెండా ను ఎగురావేయగా మాతృ సంస్థ సీనియర్ హైదరాబాద్ వై జయంతి. మరియు నాగమణి మరియు సత్యవతి లు పాల్గొని కార్యక్రమం కొనసాగించారు సంస్థ సభ్యులదరికి శాలువాలతో ఆహ్వాన



పత్రిక లతో మెమంటోస్ తో సత్కరించారు. కోలాటలతో ఆటలు పాటలు సాగినవి. 16. సంవత్సరాల పూర్వ వివరాలను హైదరాబాద్ విజయవాడ నల్లగొండ మిరియాలగూడ లో సంస్థ ఆఫీస్ లూ నడుస్తూ 350.మంది సభ్యులు కలిగిన్నారు. ఈ కార్యక్రమం లో సంస్థ. జిల్లా కమిటీ మరియు రాష్ట్ర కమిటీ మరియు జాతీయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట మమత సుధాకర్ రెడ్డి. జిల్లా కోశాధికారి. చింతల వరప్రసాద్.. జిల్లా వైస్ ప్రెసిడెంట్ డబ్బికర్ రాజ.. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. కొల్లి మురళి రాష్ట్ర కార్యదర్శి భైరు బలరాం. చాపల యాదయ్య. అమరోజు గీత. వస్కు ల. మాధవి... ఆవుల వెంకన్నయాదవ్., వంగళ కుమార్స్వామి గౌడ్,, కోవూరి హరి బాబు,ముంత వెంకన్న.,, కందిమల్ల సైది రెడ్డి, అయిలయ్య యాదవ్,, రాములు యాదవ్, నగేష్ ముదిరాజ్, దాసరి కృష్ణ, పాల్వాయి పద్మ., సైదమ్మా అలగడప,, అనసూర్య రెడ్డి,, లక్ష్మి శ్రీనివాస్ నాయక్ అమృత., చింత అర్జున్. దాసరి శేఖర్,, గోదావరి యాదవ్,, శ్రీకాంత్ యాదవ్ టీచర్,, మక్కపల్లి అంజయ్య, నిరుడు రాజయ్య,, సంస్థ జాతీయ పౌండర్ చెర్మన్ వనమాల రమేష్ నేత, పాల్గొన్నారు

## గోల్కొండ కోటలో త్రివర్ణపతాకం రెపరెప

తొలిసారి పూర్తిస్థాయి వందేమాతర గీతాలాపన

హైదరాబాద్,

గోల్కొండ కోటలో 80వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. గోల్కొండ కోటపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందానాన్ని స్వీకరించారు. ఇక, గోల్కొండ కోటపై తొలిసారిగా 'వందేమాతరం' గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కోట ప్రాంగణం దేశభక్తి నినాదాలతో మార్మోగింది. 80వ



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర్య వేడుకలు ప్రజల్లో నూతన ఉత్సాహం, చైతన్యం నింపాలన్నారు. అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణానికి కొత్త ఊపునివ్వాలని ఆకాంక్షించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించు కోవాలని పిలుపునిచ్చారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుతూ దేశభక్తి, పరస్పర గౌరవం పెంపొందించాలని అన్నారు. అసమానతలు లేని శాంతియుత, సౌభ్రాతృత్వ భారతదేశాన్ని నిర్మించాలని తెలిపారు. సమరయోధుల త్యాగాలకు అదే నిజమైన నివాళి అని సీఎం వ్యాఖ్యానించారు. సమన్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వంతో 80వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకోవాలని ఆకాంక్షించారు. నవ భారత నిర్మాణంలో ప్రతి పౌరుడు కర్తవ్యనిష్టతో ముందుకు సాగాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

# శ్రీ అక్షర గ్రామర్ స్కూల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మహమ్మదాబాద్. ఆగస్టు 15. అక్షర కలం : దేశాయిపల్లి ఎక్స్‌రోడ్‌లోని శ్రీ అక్షర గ్రామర్ స్కూల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జెండాకు వందనం చేశారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ డి. మోహన్ రెడ్డి, దేశాయిపల్లి సర్పంచ్ శాంతమ్మ భీమయ్య, ఉప సర్పంచ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ రఘు యాదవ్, పాషా, గఫార్ ఖాన్, చెన్నప్ప, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. ప్రహ్లాద్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి.



ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కె. ప్రహ్లాద్ రెడ్డి మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే క్రమశిక్షణ, దేశభక్తి, మానవతా విలువలను అలవర్చుకుని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. విద్యను అభ్యసించడంతో పాటు సమాజం పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.
విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రసంగాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల ప్రతిభను తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, పాఠశాల సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, కృష్ణయ్య, మొగులయ్య, రాధా, సువర్ణ, షాజిదా బేగం, అస్మిత, మనీషా, కృష్ణమ్మ, కవిత, రాధిక, తల్లిదండ్రులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలకు పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.

# ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో, ఆదేశాల మేరకు పలు వార్డుల్లో జాతీయ జెండాలు ఆవిష్కరించిన చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్.

**అక్షర కలం ఇల్లందు ప్రతినిధి :-**

80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో, వారి ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ గారు పలు ప్రాంతాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించి ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరులకు ఘన నివాళు లర్పించారు.



స్వేచ్ఛా భారత నిర్మాణం కోసం మహనీయులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, వారి ఆశయాల సాధనకు కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ గారు మాట్లాడుతూ, భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ సమాజ అభివృద్ధికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యత నిర్వర్తించాలని అన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, సోదరభావాలను కాపాడుకోవడం ప్రతి భారతీయుడి కర్తవ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ జెండాకు వందనం చేసి దేశభక్తిని చాటుకున్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఇల్లందు పట్టణమంతటా ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడి ప్రజల్లో దేశభక్తి, జాతీయ చైతన్యాన్ని మరింత పెంపొందించాయి.

# మొక్కలు నాటిన విద్యుత్ సిబ్బంది

**మందమర్రి, ఆగస్టు 15 అక్షర కలం:**



దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ మహోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పట్టణంలోని అందుగుల పేట 33/11 కెవి సబ్ స్టేషన్ లో జాతీయ పతాకావిష్కరణ అనంతరం సబ్ స్టేషన్ ప్రాంగణంలో విద్యుత్ సిబ్బంది మొక్కలు నాటారు. దేశభక్తిని చాటుతూ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ విద్యుత్ సిబ్బంది మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) బి శ్రీనివాస్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య స్ఫూర్తితో దేశాన్ని, ప్రకృతిని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఒక మొక్క – ఒక జీవితం అనే నినాదంతో మొక్కలను నాటి, వాటిని సంరక్షించాలని కోరారు. ప్రజలందరూ ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా కనీసం ఒక మొక్కనైనా నాటాలని స్వాతంత్ర్యం తెచ్చిన వారిని గుర్తుచేసుకుంటూ భావితరాలకు పచ్చని భవిష్యత్ ఇద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ సుదేష్ణ, లైన్ మెన్ (ఎల్ఎం) ఎండి ఖాజా అలీ, అసిస్టెంట్ లైన్ మెన్ (ఏఎల్ఎం) లు ఆంజనేయులు, కబీర్ దాస్, సురేష్, పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**వీణవంక, ఆగస్టు 15 ( అక్షర కలం ):**

వీణవంక మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం వైభవంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు , ప్రభుత్వ, పాఠశాలలో అధికారులు,సిబ్బంది జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ?తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రమేష్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ఆవుల తిరుపతి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, వీణవంక జీపీ లో సర్పంచ్ దాసారపు సరోజన, మల్లన్నపల్లి లో సర్పంచ్ కలకొండ సరోజన మధుకర్ రెడ్డి, యుప్ టీవీ కార్యాలయం లో సిబ్బంది త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ సార్వభౌమాధికారాన్ని, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ?అలాగే మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో వేడుకలను ముమ్మరంగా నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో ఉప సర్పంచ్‌లు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు..



# స్వాతంత్ర సాధనలో అమరుల త్యాగాలు మరువలేనివి

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15:**



భారతదేశ స్వాతంత్ర సాధనలో అమరుల త్యాగాలు మరువలేనివని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు తెలిపారు. 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డిసిపి ఎ భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్లు పి చంద్రయ్య, వి రాములు, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ లతో కలిసి హాజరై, పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతం, తెలంగాణ గీతాలాపనలో పాల్గొని ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి సందేశాన్ని అందించారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసి వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. జిల్లాలోని 892 స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన 100 కోట్ల 10 లక్షల రూపాయల బ్యాంకు లింకేజీ చెక్కును మంచిర్యాల జిల్లా సమాఖ్య సభ్యులకు అందజేశారు. పిఎంఎఫ్ఎంఈ పథకంలో 18 మంది లబ్ధిదారులకు 46 లక్షల 72 వేల 346 రూపాయల చెక్కును అందజేశారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. వేడుకలకు హాజరైన అధికారులు, ప్రముఖులు, మీడియా, ప్రజల కొరకు గ్యాలరీ, త్రాగునీరు, పారిశుద్ధ్యం ఇతర కార్యక్రమాల ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు భద్రతతో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులు

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15:
ప్రజలకు మరింత పారదర్శకంగా, అవకతవకలకు తావు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు క్యూఆర్ కోడ్ భద్రతతో కూడిన ట్యాంపర్ ప్రూఫ్ స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డిసిపి ఎ భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్లు పి చంద్రయ్య, వి రాములు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల, బెల్లంపల్లి నియోజకవర్గాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వినోద్, కనీస వేతనాల బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి మోతీరామ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, జిల్లా పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి బ్రహ్మారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బానేష్ లతో కలిసి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం విధ్వంసం నుంచి వికాసం వైపు దూసుకెళ్తుందని తెలిపారు. అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు స్మార్ట్ రేషన్ కార్డులను అందుబాటులోకి తీసుకురావడం సంతోషంగా ఉందని తెలిపారు. మంచిర్యాల జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, ఈ విజయంలో జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధుల కృషి అభినందనీయమని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్



కుమార్ రెడ్డితో కలిసి సంగారెడ్డిలో స్మార్ట్ రేషన్ కార్డుల కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, ఈ క్రమంలో మంచిర్యాల జిల్లాలో లబ్ధిదారులకు కార్డులు అందించడం ఆనందంగా ఉందని తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు వంశీకృష్ణ మాట్లాడుతూ, ప్రజలకు ప్రాథమిక సౌకర్యాల కోసం ఇబ్బందులు ఉండకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో ప్రభుత్వ విద్యా వ్యవస్థలో గణనీయమైన పురోగతి సాధిస్తున్నామని, ర్యాంకింగ్‌లో 2వ స్థానంలో, విద్యార్థుల నమోదు విషయంలో మొదటి స్థానంలో నిలవడం గర్వకారణం అని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1 కోటి స్మార్ట్ రేషన్ కార్డులు అందజేస్తున్నామని, కొత్త సాంకేతికతతో రూపొందించిన ఈ కార్డుల ద్వారా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పారదర్శకంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ఆరు గ్యారంటీల అమలులో స్మార్ట్ కార్డులు కీలకంగా మారనున్నాయని, రాష్ట్రంలో ప్రజాపాలన నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, క్యూఆర్ కోడ్‌తో కూడిన ట్యాంపర్ ప్రూఫ్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో భాగంగా 100 మంది లబ్ధిదారులకు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులు ప్రతి వ్యక్తికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యం అందిస్తోందని, రైతులు పండించిన సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ అందిస్తుందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో నూతనంగా 40 వేల 456 రేషన్ కార్డులు జారీ చేయడం జరిగిందని, రేషన్ కార్డు ద్వారా అర్హులైన లబ్ధిదారులు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందవచ్చని తెలిపారు. ప్రజలకు మరింత పారదర్శకంగా, సాంకేతికత ఆధారంగా సేవలు అందించేందుకు స్మార్ట్ రేషన్ కార్డులు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, దేశంలోనే తొలిసారిగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. అట్టడుగు వర్గాల ప్రజలకు ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రభుత్వ పథకాలు అందించేందుకు డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను రూపొందించడం జరిగిందని తెలిపారు. సంగారెడ్డిలో లాంఛనంగా ప్రారంభించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి కొనసాగింపుగా మంచిర్యాల జిల్లాలో 100 మంది లబ్ధిదారులకు కార్డులను అందించడం జరిగిందని, మండలాల వారీగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కొనసాగుతుందని తెలిపారు. ప్రభుత్వం రైతులకు, మహిళలకు ప్రాధాన్యతనిస్తూ వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3 వేల 500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరిగిందని, మంచిర్యాల నియోజకవర్గంలో పంటల ఉత్పత్తి ఊహించని విధంగా పెరిగిందని, రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. పెన్షన్లకు సంబంధించి వృద్ధాప్య పెన్షన్ మినహా ఇతర కేటగిరీలకు ఆగస్టు 31వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు జారీ చేయడమే కాకుండా ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తుందని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో పలు ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో ప్రజలు, రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత పారదర్శకంగా, ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఇకపై అవినీతికి తావులేదు

## స్మార్ట్ రేషన్ కార్డులతో పారదర్శకంగా రేషన్ పంపిణీ

## కుటుంబ సభ్యుల వివరాల మార్పులు, చేర్పులు సులభతరం

## ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమానికి పెద్దపీట

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

## పాల్గొన్న ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్, ఆగస్టు 15 (అక్షర కలం):
రాష్ట్రంలో రేషన్ పంపిణీ వ్యవస్థను మరింత సులభతరం చేయడంతో పాటు పూర్తిస్థాయి పారదర్శకత తీసుకురావడమే లక్ష్యంగా స్మార్ట్ రేషన్ కార్డుల విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చినట్లు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఇకపై రేషన్ సరుకుల పంపిణీలో అవినీతికి, అక్రమాలకు తావులేకుండా సాంకేతికత ఆధారంగా వ్యవస్థ పనిచేస్తుందని స్పష్టం చేశారు.
80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని లాంఛనంగా ప్రారంభించారు. పలువురు లబ్ధిదారులకు స్వయంగా స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.

**కోటి ఐదు లక్షల కొత్త కార్డులు**

ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన పేద కుటుంబాలకు రేషన్ కార్డులు అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. గత పదేళ్లలో కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మందగించిందని, కుటుంబాల్లో కొత్తగా చేరిన సభ్యుల పేర్లను చేర్చుకునేందుకు కూడా అనేక ఇబ్బందులు ఎదురయ్యాయని పేర్కొన్నారు.
ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రాష్ట్రవ్యాప్తంగా కోటి ఐదు లక్షల స్మార్ట్ కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లు తెలిపారు. కుటుంబంలో కొత్తగా చేరిన సభ్యుల పేర్లను చేర్చడం ద్వారా అదనంగా సన్నబియ్యం అందించే చర్యలు చేపట్టినట్లు వివరించారు.
మహబూబ్‌నగర్ జిల్లాలో కొత్తగా మంజూరైన కార్డులతో కలిపి మొత్తం రేషన్ కార్డుల సంఖ్య 2,79,523కు చేరిందని, వీటి ద్వారా 9,61,377 మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందుతున్నారని మంత్రి తెలిపారు.

**సాంకేతికతతో పారదర్శకత**

రేషన్ పంపిణీ వ్యవస్థలో సాంకేతికతను విస్తృతంగా వినియోగిస్తున్నామని మంత్రి చెప్పారు. సాధారణ రేషన్ కార్డుల స్థానంలో స్మార్ట్ కార్డులను అందించడం ద్వారా లబ్ధిదారులకు మరింత మెరుగైన సేవలు అందించవచ్చన్నారు.
కుటుంబ సభ్యుల వివరాల్లో మార్పులు చేయడం, కొత్త సభ్యుల పేర్లను చేర్చడం, వివాహం అనంతరం పేర్లలో మార్పులు చేయడం వంటి ప్రక్రియలు గతంలో కంటే సులభతరం అవుతాయని వివరించారు.
రేషన్ దుకాణాలకు ప్రభుత్వం నుంచి ఎంత మేరకు సరుకులు వచ్చాయి, ప్రస్తుతం ఎంత నిల్వ ఉంది, లబ్ధిదారులకు ఎంత మేరకు సరుకులు పంపిణీ చేశారు వంటి వివరాలను పారదర్శకంగా తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.



స్మార్ట్ రేషన్ కార్డులోని వివరాలను లబ్ధిదారులు ఆన్‌లైన్ ద్వారా పరిశీలించుకునే వెసులుబాటు ఉంటుందన్నారు.
ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా చూడటం, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడం, అవినీతికి అవకాశం లేకుండా వ్యవస్థను పటిష్ఠం చేయడమే స్మార్ట్ రేషన్ కార్డుల ప్రధాన ఉద్దేశమని మంత్రి స్పష్టం చేశారు.

**సంక్షేమానికి ప్రాధాన్యం**

గత రెండున్నరేళ్లలో ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యానికి బోనస్, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్ వంటి పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన వారికి కొత్తగా పింఛన్లు అందించేందుకు కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల్లో అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ పేదల సంక్షేమ కార్యక్రమాలను మాత్రం నిలిపివేయకుండా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి స్పష్టం చేశారు.
ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లల విద్యపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సాంకేతికతను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు జ్ఞానాన్ని పెంపొందించుకునేలా ప్రోత్సహించాలని కోరారు. గ్రామాల అభివృద్ధి, స్వయం సమృద్ధి కోసం మహిళా సంఘాలు, రైతు సంఘాలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**రేషన్ కార్డు ఎంతో కీలకం: ఎమ్మెల్యే**

దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. పేదల ఆహార భద్రత, ఆరోగ్య భద్రతకు రేషన్ కార్డు ఎంతో కీలకమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014 నుంచి 2023 వరకు కొత్త రేషన్ కార్డుల జారీ జరగకపోవడంతో అనేక కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొన్నాయని తెలిపారు.
కుటుంబంలో కొత్తగా చేరిన సభ్యుల పేర్లను చేర్చుకునే అవకాశం లేకపోవడంతో కొందరు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమయ్యారని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కొత్త రేషన్ కార్డుల జారీకి చర్యలు చేపట్టిందన్నారు.
దేవరకద్ర నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో మొత్తం 63,367 రేషన్ కార్డులు ఉన్నాయని, వీటిలో సుమారు 20 వేల వరకు కొత్త రేషన్ కార్డులు ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు.
మే 31 వరకు కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తున్నామని చెప్పారు. కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతోందని, తదుపరి దశలో అర్హత కలిగిన వారికి కూడా స్మార్ట్ రేషన్ కార్డులు జారీ చేస్తామని తెలిపారు.

**క్యూఆర్ కోడ్‌తో వివరాలు**

స్మార్ట్ రేషన్ కార్డుపై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా కుటుంబ సభ్యుల వివరాలను మొబైల్‌లోనే పరిశీలించుకోవచ్చని ఎమ్మెల్యే వివరించారు. కుటుంబంలో కొత్త సభ్యులను చేర్చడం, అర్హత మేరకు పేర్లను తొలగించడం వంటి ప్రక్రియలు కూడా సులభతరం చేసినట్లు తెలిపారు.
స్మార్ట్ రేషన్ కార్డులను ఎవరూ దుర్వినియోగం చేయరాదని, కార్డులను మార్చడం, నకిలీ కార్డులు రూపొందించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం తగ్గుతుంది: కలెక్టర్ జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా కోటికి పైగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ జరుగుతోందన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# దేశవిభజన ఒక చీకటి అధ్యాయం !

**స్వాతంత్ర్యం తెచ్చామని కాంగ్రెస్ నేతలు ఇప్పటికీ చంకలు గుద్దుకుంటుంటారు. స్వాతంత్ర్య పోరాటంలో తామే పాల్గొన్నామన్న భావన వ్యాప్తి చేయడం ద్వారా రాజకీయ లబ్ది పొందాలనుకుంటారు. నిజానికి ఎందరో మహానుభావులు ఉద్యమించారు. లక్షల మంది అసువులు బాసారు. అన్నింటికి మించి కాంగ్రెస్ చేసిన దుర్మార్గం కారణంగా దేశం రెండు ముక్కలయ్యింది. లక్షలాది మంది శవాల మీద జెండా ఎగరేశారు. ఓ రకంగా ఆగస్ట్ 14 , 1947 కాళరాత్రి అని చెప్పకతప్పదు. 1947 ఆగస్టు 14 ఉదయం. ఒకవైపు కరాచీలో పాక్ అనే కొత్త దేశం పురుడుపోసుకుంటోందన్న సంబరాలు, మరోవైపు ఢిల్లీలో దశాబ్దాల పారతంత్రం వీడి స్వాతంత్ర్యపు వెలుగులు విరజిమ్మబోతున్నాయన్న సంబరం..కానీ, పంజాబ్, బెంగాల్‌లలోని లక్షలాది ఇళ్లలో మాత్రం హర్షాతిరేకాలు లేవు.. కేవలం కంటిమీద కునుకు లేని భయం, గుండెల్ని పిండేసే అనిశ్చితి మాత్రమే అక్కడి ప్రజల్లో కనిపించింది. దానికి కారణం తెల్లారితే తమ ఊరు, తమ ఇల్లు ఏ దేశంలో ఉంటాయో అక్కడ ఎవరికీ తెలియని దుర్భరమైన పరిస్థితి. సరిహద్దులను నిర్ణయించే బాధ్యతను బ్రిటీష్ న్యాయవాది జాన్ రెడ్‌క్లిఫ్‌కు అప్పగించినప్పటికీ, ఆయన గీసిన ఆ వినాశకరమైన గీత ఆగస్టు 14న బయటకు రాలేదు. ఆ తుది నిర్ణయాన్ని ఆగస్టు 17 వరకు దాచిపెట్టారు.**

అంటే అర్ధరాత్రి రెండు దేశాలు స్వతంత్రంగా మారినప్పటికీ, వేలాది కుటుంబాలకు తమ సొంత ఇల్లు భారత్‌లో ఉందో, పాకిస్థాన్‌లో ఉందో తెలియని ఒక విచిత్రమైన, విషాదకరమైన పరిస్థితిలో7 ఉండిపోయారు. విభజన ప్రకటన ఇరు ప్రాంతాల ప్రజల్లో తీవ్ర ఆవేదన, ఆందోళన నింపింది. అందుకే ఆగస్టు 14 భారత దేశానికి ఒక చీకటి రోజుగా పరిగణిస్తారు. ఇది స్వాతంత్ర్యం తీసుకుని వచ్చిన దానికన్నా పెను విషాదాన్ని నింపింది. ఒక రకంగా చెప్పాలంటే 1947 ఆగస్టు 14 రాత్రి కేవలం భారత్‌ను చీల్చడానికి ఉద్దేశించిన రోజుగానే చూడాలి. దేశాలను విభజించడానికి గీసిన గీతకు ఆనాటి పెద్దలు అంగీకారం తెలపడం నేటికీ జీర్ణించుకోలేని చరిత్రగా మిగిపోతుంది. విభజనకు గీసిన ఒక గీత మధ్య అసలు మనిషి ఎక్కడ నిలబడ్డాడనేది అంతుచిక్కని ప్రశ్నగా మిగిలి పోయింది. ఈ చారిత్రక ఘట్టాన్ని అర్థం చేసుకోవాలంటే ముందుగా ఆగస్టు 14న కరాచీలో ఏం జరిగిందో చూడాలి. ఆ రోజు ఉదయం 9 గంటలకు సింధ్ అసెంబ్లీ భవనం బయట ఉత్సాహంతో జనం కిక్కిరిసిపోయారు. మహమ్మద్ అలీ జిన్నా, లార్డ్ మౌంట్‌బాటన్ ఒకే రాచరికపు బగ్గీలో అక్కడికి చేరుకున్నారు. కరాచీలోని రాజ్యాంగ పరిషత్ ప్రత్యేక సమావేశంలో అధికార మార్పిడి ప్రక్రియ అధికారికంగా ముగిసింది. అయితే, మౌంట్‌బాటన్‌కు అక్కడ ఎక్కువ సేపు గడిపే వ్యవధి లేదు. మధ్యాహ్నం 2 గంటలకే ఆయన ఢిల్లీకి పయనమయ్యారు. ఎందుకంటే అదే రోజు అర్ధరాత్రి భారత్ స్వాతంత్య వేడుకల్లో ఆయన పాల్గొనాల్సి ఉంది. ఇక, కరాచీలో సంబరాలు ముగిసి ఢిల్లీలో అర్ధరాత్రి వేడుకలకు వేదిక సిద్ధమవుతుంటే, పంజాబ్‌లో మాత్రం సరిహద్దు రక్తసిక్తమయ్యింది. విభజన వార్త కేవలం పత్రికలకే పరిమితం కాకుండా ప్రజల గుమ్మాల ముందుకు వచ్చింది. హిందువులు, ముస్లింలు, సిక్కులు తమ ఇళ్లను వదిలి వెళ్లాలో వద్దో తెలియక కొట్టుమిట్టాడారు. పంజాబ్‌లో రైళ్లు నడుస్తున్నాయి, కానీ అవి కేవలం ప్రయాణికులను మాత్రమే కాక, ముక్కలైన జీవితాలను మోసుకెళ్తున్నాయి. ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ 8 మధ్య దాదాపు ఏడు లక్షల మంది శరణార్థులు రైళ్ల ద్వారా సరిహద్దులు దాటారని అంచనా. కానీ, అసలు భయానక దృశ్యం ఆగస్టు 17 తర్వాత మొదలైంది. రెడ్‌క్లిఫ్ లైన్ బహిర్గతమయ్యాక, తమ ఊరు పరాయి దేశంలోకి వెళ్లిపోయిందని తెలిసిన దాదాపు 1.5 కోట్ల మంది ప్రజలు కాలినడకన, బస్సుల్లో, రైళ్లలో ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని సరిహద్దులు దాటడం ప్రారంభించారు. మార్గమధ్యంలో శరణార్థుల కాఫిలాలు, రైళ్లపై దాడులు జరిగాయి. దహనమైన, నిశ్శబ్దంగా శవాల దిబ్బగా మారిన రైళ్లు స్టేషన్లకు చేరుకున్నాయి. ఈ హింసలో 5 నుంచి 10 లక్షల మంది లేదా కొన్ని అంచనాల ప్రకారం 15 నుంచి 20 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 75 వేల మంది మహిళలు కిడ్నాప్‌లు, లైంగిక హింసకు గురయ్యారు. దేశమంతా ఒకవైపు పండుగ వాతావరణం, మరోవైపు రక్తపాతంతో అల్లకల్లోలంగా ఉంటే, మహాత్మా గాంధీ మాత్రం ఈ వేడుకలకు చాలా దూరంగా కలకత్తాలోని బెలియాఘాటాలో ఉన్న హైదరీ మంజిల్‌లో ఉన్నారు.

Partition of India in August 1947




కలకత్తాలో ఆగస్టు 16–18 మధ్య జరిగిన హింసలో 4,000 మందికి పైగా చనిపోయిన వేళ, గాంధీ అక్కడే ఉండి శాంతి కోసం నిరాహార దీక్షలు చేపట్టారు. బ్రిటిష్ పాలన అధికారికంగా అంతమై, కొత్త పతాకం ఎగిరింది. కానీ, ఆ వెలుగుల వెనుక దట్టమైన చీకటి దాగి ఉంది. ఒకవైపు అధికార మార్పిడి, మరోవైపు కోట్ల మంది నిరాశ్రయుల కాళ్ల నడకలు..శాల దిబ్బలు వంటివన్నీ కళ్లముందు కదలాడాయి. జిన్నా ఎత్తులకు లొంగిపోవడంతో దేశం భారీ మూల్యం చెల్లించుకుంది. గాంధీ, నెహ్రూలు ప్రేక్షకపాత్ర వహించారు. మారణహోమాన్ని ఆపలేక పోయారు. ప్రజలను నడివీధుల్లో నిరాశ్రయులను చేశారు. ఇప్పటికీ అనేక కుటుంబాలు ఆ క్షోభ నుంచి కోలుకోలేదు. స్వాతంత్ర్యం తెచ్చామని ప్రగల్భాలు పలుకుతున్న నేటి కాంగ్రెస్ నేతలు ఆనాటి మారణహోమానికి సమాధానం చెప్పగలరా? ఈ విభజన కేవలం కాంగ్రెస్ లొంగుబాటు తీరు వల్లే అని ప్రపంచానికి తెలియదా? దేశాన్ని ఐక్యంగా ఉంచడంలో విఫలమైన ఆనాటి కాంగ్రెస్ నాయకత్వాన్ని ఏమనాలి? ఇవన్నీ సమాధానం లేని ప్రశ్నలుగానే ఉన్నాయి.

# తెలంగాణ క్రీడాకారులు ముందంజలో ఉండాలి

## స్పోర్ట్స్ అథారిటీ ఎండీ సోనీ బాలాదేవి:

## ఎల్‌బీ స్టేడియంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు:

**హైదరాబాద్ కరస్పాండెంట్:( అక్షర కలం, ఆగస్టు 15,)**

ఎనిమిదవ ఎడిషన్ ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026తో పాటు రానున్న అన్ని జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల్లో తెలంగాణ క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డా. ఏ. సోనీ బాలాదేవి ఆకాంక్షించారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో శనివారం ఎల్‌బీ స్టేడియంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను



ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, క్రీడాభిమానులు, తల్లిదండ్రులు, కోచ్‌లు, స్పోర్ట్స్ అథారిటీ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. ఏ. సోనీ బాలాదేవి జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ జెండాకు వందనం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ క్రీడాకారులకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రానున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026లో తెలంగాణ క్రీడాకారులు అన్ని విభాగాల్లో అగ్రస్థానంలో నిలిచేలా కృషి చేయాలని ఆమె అన్నారు. అలాగే భవిష్యత్తులో జరిగే అన్ని క్రీడా పోటీల్లో తెలంగాణ క్రీడాకారులు అత్యుత్తమ స్థాయిలో రాణించి రాష్ట్ర ఖ్యాతిని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు. క్రీడల్లో ప్రతిభను గుర్తించి, క్రీడాకారులను ప్రోత్సహించడంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఎల్లప్పుడూ ముందుంటుందని డా. సోనీ బాలాదేవి తెలిపారు. ప్రతిభావంతులైన క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం, శిక్షణ, సహకారం అందిస్తూ వారి ప్రతిభను మరింతగా వెలికితీసేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీమతి అనిత, డిప్యూటీ డైరెక్టర్లు రవితేజ, రవీందర్, శ్రీనివాస్, అశోక్ కుమార్, ఇంజనీర్ శ్రీనివాస్, అకౌంట్స్ ఆఫీసర్ శిరీష, అసిస్టెంట్ డైరెక్టర్లు కే.ఆర్. బట్టార్, అశ్విని దద్వే, ఇతర అధికారులు, సిబ్బంది, కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఆర్డీవో కార్యాలయంలో ఘనంగా. 80వ స్వాతంత్ర్య ది నోత్సవవేడుకలు.

**అక్షర కలం / భద్రాచలం**

భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిఎనభైసంవత్సరాలుపూర్తయినసందర్భంగా2026ఆగస్టు 15వతేదీశనివారంఆర్డీవోకార్యాలయంలోఎనభైవస్వాతంత్ర్యదినోత్సవవేడుకలనుఘనంగానిర్వహించారు. ఈసందర్భంగాసంగం. వెంకటపుల్లయ్య,జాతీయపతాకాన్నిఆవిష్కరించిజెండావందనంచేశారు. అనంతరంమాట్లాడుతూస్వాతంత్ర్యం అనేది ఎందరో మహనీయుల త్యాగాలు,పోరాటాల ఫలితమని,వారిత్యాగాలనస్మరించుకుంటూదేశసమైక్యత,సమగ్రత,అభివృద్ధికోసంప్రతిఒక్కరూబాధ్యతగాపనిచేయాలనిఅన్నారు. ప్రభుత్వకార్యాలయాల్లోపని చేసేఅధికారులు,సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు



అందిస్తూప్రజాసంక్షేమానికిఅంకితభావంతోపనిచేయాలనిఆయనసూచించారు. దేశఅభివృద్ధిలోప్రతిపౌరుడిభాగస్వామ్యంఎంతోవముఖ్యమనిపేర్కొన్నారు. కార్యక్రమానికిడా,,వేముల. కామేశ్వరరావు, అసిస్టెంట్ ప్రొఫెసర్. ముఖ్యఅతిథిగాహాజరైస్వాతంత్ర్యదినోత్సవప్రాముఖ్యతను,భారతస్వాతంత్ర్యపోరాటచరిత్రనువివరించారు. మహాత్మాగాంధీ,నేతాజీసుభాష్. చంద్రబోస్, భగత్‌సింగ్ తదితర అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు చేసినత్యాగాలనుఈసందర్భంగాస్మరించుకున్నారు. స్వాతంత్ర్యాన్ని సాధించడం ఎంత గొప్ప విషయమో,సాధించిన స్వాతంత్ర్యాన్నికాపాడుకుంటూదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం అంతే ముఖ్యమని డాక్టర్ వేముల. కామేశ్వరరావు, ఎర్కొన్నారు. ప్రస్తుత తరానికిస్వాతంత్ర్యపోరాటచరిత్రను,రాజ్యాంగవిలువలనుతెలియజేయాల్సినఅవసరంఉందనిఆయనఅన్నారు. యువతవిద్య,క్రమశిక్షణ,నైతిక విలువలు,దేశభక్తితో ముందుకుసాగిదేశప్రగతిలోభాగస్వాములుకావాలనిపిలుపునిచ్చారు. జాతీయసమైక్యత, సామాజిక బాధ్యత,ప్రజాసేవవంటివిలువలనుప్రతిఒక్కరూఆచరించాలనిసూచించారు. ఈ కార్యక్రమంలోటీఎ×. పార్క్, టీఎ×. రాజశేఖర్ రెడ్డి, ఆర్డీవో కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. దేశభక్తి,జాతీయ స్ఫూర్తితో కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. అనంతరం జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది.

## ఇల్లందు నివాసి బానోతు లక్ష్మీరచన ఐఏఎస్ ట్రైనీగా ఎంపిక కావడం పట్ల అభినందనలు తెలిపిన ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య.

**అక్షర కలం ఇల్లందు ప్రతినిధి:-**




ఇల్లందు పట్టణానికి చెందిన బానోత్ లక్ష్మీ రచన ఐఏఎస్‌గా ఎంపిక కావడం ఎంతో గర్వకారణంగా ఉందని ఈ సందర్భంగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆమెకు అభినందనలు తెలిపారు. ఇల్లందు మార్గదర్శిని పాఠశాలలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలో పాల్గొన్న శాసనసభ్యులు కోరం కనకయ్య మార్గదర్శిని పాఠశాల పూర్వ విద్యార్థిని బానోతు లక్ష్మీరచన ఐఏఎస్ కు ఎంపీక కావడం పట్ల ఆనందంగా ఉందని ఈ సందర్భంగా మార్గదర్శిని పాఠశాల స్వాతంత్ర్య వేడుకలలో పాల్గొన్న ఐఏఎస్ భారత్ లక్ష్మీ రచన నను ఘనంగా సన్మానించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు లక్ష్మీ రచన విజయం స్ఫూర్తిదాయకమని పట్టుదల, కృషి ఉంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని బానోతు లక్ష్మీ రచన నిరూపించారన్నారు. భవిష్యత్తులో ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్గదర్శిని ఉన్నత పాఠశాల డైరెక్టర్ ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ అరవపల్లి రాధాకృష్ణ, ఇంద్రనగర్ మార్గదర్శిని పాఠశాల ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ ప్రిన్సిపాల్ యాదగిరి రాంబాబు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి స్కూల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.. జెండా ఎగురవేసిన " పి. స్వరాజ్యం"

**అక్షర కలం/ ఖమ్మం నగరం:**

భారతదేశ 80వ, స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని 58వ, డివిజన్ రమణ గుట్టలో అంగనవాడి స్కూల్లో స్వాతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించి. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ పి. స్వరాజ్యం జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. అనేకమంది మహనీయుల





త్యాగాలు, పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులను ఈ సందర్భంగా స్మరించుకోవడం గర్వంగా ఉందన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాటం చేసి ప్రాణ త్యాగం పాత్ర కూడా ఎంతో కీలకమైందని పి. స్వరాజ్యం గుర్తు చేశారు. బ్రిటీష్ పాలకుల దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున సమ్మెలు, ప్రదర్శనలు నిర్వహించి తమ నిరసనను వ్యక్తం చేశారని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన అమర వీరుల త్యాగాలను ప్రత్యేకంగా స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు నాగమణి, జ్యోతి, విజయలక్ష్మి, రాజ్యం, ఆ డివిజన్ మహిళలు గాయత్రి, శ్రీలక్ష్మి, సరిత, రాధా, లావణ్య, ప్రశాంతి, సంగీత,కమలమ్మ, యాదమ్మ, రవళి, తదితరులు పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు.

## దేశ అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి

**మహనీయుల త్యాగాల ఫలితమే స్వేచ్ఛ జీవులం**

**టిజెఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ**

**ఖమ్మం ప్రెస్ క్లబ్ అట్టహాసంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

దేశ అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని, లౌకికవాద ప్రజాస్వామ్య సమ సమాజా నిర్మాణం కోసం ఆనాటి మహనీయులు చేసిన త్యాగాల ఫలితాలుగానే నేడు స్వేచ్ఛ జీవులుగా ఉంటున్నామని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమ ముఖ్య అతిథులు యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు మాట్లాడుతూ..స్వాతంత్ర్య కోసం అనేకమంది తమ ప్రాణాలను తృణప్రాయంగా పెట్టి స్వాతంత్ర్యన్నీ సాధించాలని, వారు చేసిన త్యాగాలు బావితరాలకు మార్గదర్శకమని




అన్నారు. ఐక్యతతోనే ఏదైనా సాధించవచ్చు అని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తమ యూనియన్ నిరంతరం పాటుపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, వెలుగు ప్రశాంత్ రెడ్డి, మందుల ఉపేందర్, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రెస్ క్లబ్ కోశాధికారి బిక్కీ గోపి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్వీ రెడ్డి, ఉపాధ్యక్షులు పానకాలరావు,రేపాక యాదగిరి, మూల జీవన్ రెడ్డి, నాయకులు తిరుపతిరావు,ఉల్లోజు రమేష్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, పులి శ్రీను, రోసి రెడ్డి, నాగ శేఖర్, బోనగిరి యాదగిరి, మోహన్, కూరపాటి నరేష్, నల్లమోతు శ్రీను, రోజా, కిరణ్మయి, మాధవి, బత్తుల శంకర్, రవీందర్, రవి, మంద వెంకటేశ్వర్లు, లింగయ్య, పెంటి వెంకటేశ్వర్లు,రేగళ్ల లక్ష్మణ్ కొండలరావు, రాంబాబు, సాంబశివరావు, రమేష్, బోడ పట్ల సతీష్, బిక్షం, పాషా, తదితరులు పాల్గొన్నారు.

## సూర్యచంద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో షెడ్ నిర్మాణం :

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు,15)**


మరికల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల విద్యార్థుల అసెంబ్లీ నిర్వహణకు స్టేజ్ షెడ్డును సూర్యచంద్ర ఫౌండేషన్ అధినేత జిల్లా కాంగ్రెస్ నాయకులు, సూర్య మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టడం జరిగింది సామాజిక కార్యక్రమాల్లో సూర్యచంద్ర ఫౌండేషన్ అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నందుకు సూర్యచంద్ర ఫౌండేషన్ అధినేత సూర్యమోహన్ రెడ్డికి పాఠశాల, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు ప్రత్యేక




కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాల ఆవరణలో అసెంబ్లీ నిర్వహించే సమయంలో ఉపాధ్యాయులు స్టేజిపై ఎండకు నిలబడి కార్యక్రమం నిర్వహించేవారు అని విషయం తెలిసిన వెంటనే షెడ్ నిర్మించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట





## దేశవాళీ క్రికెట్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి

దేశవాళీ క్రికెట్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని భారత దిగ్గజ కెప్టెన్ కపిల్ దేవ్ అన్నాడు. దేశవాళీ క్రికెట్ ఆడని భారత ఆటగాళ్ల పట్ల బీసీసీఐ కఠినంగా వ్యవహరించాలని సూచించాడు. గత రెండేళ్లుగా స్పిన్ బౌలింగ్ ఎదుర్కోవడంలో టీమిండియా తడబడుతోంది. ముఖ్యంగా యువ ఆటగాళ్ల సామర్థ్యంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. స్పిన్ బౌలింగ్‌ను సమర్థవంతంగా ఆడలేకనే టీమిండియా సొంతగడ్డపై న్యూజిలాండ్, సౌతాఫ్రికా చేతుల్లో క్లీన్ స్వీప్ అయ్యింది. అయితే టెస్ట్‌ల్లో టీమిండియా ఘోర వైఫల్యానికి స్పిన్ బౌలింగ్‌ను సమర్థవంతంగా ఆడలేకపోవడమే ప్రధాన కారణమని కపిల్ దేవ్ అన్నాడు. అగ్రశ్రేణి ఆటగాళ్లు దేశవాళీ క్రికెట్‌కు దూరంగా ఉండటంతోనే స్పిన్ బౌలింగ్‌ను సరిగ్గా ఆడలేకపోతున్నారని అభిప్రాయపడ్డాడు. 'దేశవాళీ క్రికెట్ ఆడటం చాలా ముఖ్యం. టాప్ క్లాస్ ప్లేయర్లు తగినంతగా దేశవాళీ క్రికెట్ ఆడకపోవడం వల్లే భారత జట్లు స్పిన్ బౌలింగ్‌ను ఎదుర్కోవడంలో ఇబ్బంది పడుతున్నాయి. ఈ విషయంలో బీసీసీఐ కఠినంగా వ్యవహరించి అందరూ దేశవాళీ రెడ్ బాల్ క్రికెట్ ఆడేలా చూడాలి. దాంతో టాప్ క్లాస్ ఆటగాళ్ల నుంచి ఎంతో నేర్చుకునే అవకాశం కుర్రాళ్లకు లభిస్తోంది. ఈ మధ్య భారత్ ఎక్కువగా టీ20లు, వన్డేలు ఆడుతోంది. టెస్ట్ క్రికెట్ పూర్తిగా భిన్నమైదని. ఈ సమస్యను అధిగమించడానికి ఒక పరిష్కార మార్గాన్ని కనుగొనాలి. టీ20 మ్యాచ్‌లు పెరిగినందున పేసర్లు గాయాల బారిన పడకుండా వారి వర్క్‌లోడ్‌పై బీసీసీఐ ఫోకస్ పెట్టాలి.'అని సూచించాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2027లో భాగంగా రెండు టెస్ట్‌ల సిరీస్ కోసం టీమిండియా శ్రీలంక పర్యటనకు వెళ్లింది. ఆగస్ట్ 15 నుంచి ఈ సిరీస్ మొదలవ్వనుంది. గాలే వేదికగా తొలి టెస్ట్ జరగనుంది. డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్ ఆశలు సజీవంగా ఉండాలంటే ఈ సిరీస్‌ను టీమిండియా 2–0తో క్లీన్ స్వీప్ చేయాలి.

## పోర్చుగల్ టీ20 జట్టు కెప్టెన్‌గా మోసెస్ హెన్రిక్స్

క్రికెట్ ప్రపంచంలో ఆస్ట్రేలియా తరఫున సుదీర్ఘ కాలం పాటు ఆల్ రౌండర్‌గా సేవలందించిన మోసెస్ హెన్రిక్స్ తన కెరీర్‌లో అత్యంత ఆసక్తికరమైన రెండో అధ్యాయాన్ని ప్రారంభించాడు. ఇన్నాళ్లు ఆస్ట్రేలియా తరఫున క్రికెట్ ఆడిన అతడు.. ఇప్పుడు మరో దేశ జాతీయ జట్టుకు కెప్టెన్ అయ్యాడు. ఈ మేరకు పోర్చుగల్ జాతీయ క్రికెట్ జట్టు కెప్టెన్‌గా హెన్రిక్స్‌ను నియమిస్తూ పోర్చుగల్ క్రికెట్ బోర్డు ప్రకటన విడుదల చేసింది. అతడి సారథ్యంలోనే పోర్చుగల్ జట్టు 2028 టీ20 వరల్డ్ కప్ యూరప్ సబ్–రీజినల్ క్వాలిఫయర్ 'సి'లో తలపడనుంది. ఫిన్‌లాండ్ వేదికగా ఆగస్టు 14 నుంచి 21 వరకు ఈ టోర్నీ జరగనుంది. ఫుట్‌బాల్ లెజెండ్ క్రిస్టియానో రొనాల్డో జన్మించిన పోర్చుగల్‌లోని 'మదీరా' దీవిలోనే హెన్రిక్స్ జన్మించాడు. చిన్నతనంలో కుటుంబంతో కలిసి ఆస్ట్రేలియాకు వలస వెళ్లాడు. ఆస్ట్రేలియా జాతీయ జట్టు తరఫున 4 టెస్టులు, 16 వన్డేలు, 24 టీ20 మ్యాచ్‌లు ఆడాడు మోసెస్ హెన్రిక్స్. న్యూ సౌత్ వేల్స్, బిగ్ బాష్ లీగ్‌లో సిడ్నీ సిక్సర్స్ తరఫున ఆడాడు. అంతేకాకుండా సిడ్నీ సిక్సర్స్ జట్టుకు వరుసగా 2019–20, 2020–21 సీజన్లలో కెప్టెన్‌గా టైటిళ్లు సాధించి పెట్టాడు. 2021లో బంగ్లాదేశ్‌తో ఆసీస్ తరఫున తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. మూడేళ్ల కూలింగ్–ఆఫ్ పీరియడ్ పూర్తి చేసుకుని పోర్చుగల్ తరఫున ఆడే అర్హత సాధించాడు. గత నెలలోనే ఆస్ట్రేలియా దేశవాళీ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన 39 ఏళ్ల హెన్రిక్స్, తన జన్మభూమి అయిన పోర్చుగల్‌కు ఆడాలనే నిర్ణయాన్ని వెల్లడించాడు. అయితే కేవలం ఆటగాడిగానే కాకుండా బోర్డు అతనికి ఏకంగా జట్టు నాయకత్వ పగ్గాలను అప్పగించింది.ఐసీసీ నిబంధనల ప్రకారం ఈ టోర్నీ ఫైనల్ గెలిచిన జట్టు యూరోపియన్ రీజినల్ క్వాలిఫయర్ రౌండ్‌కు చేరుకుంటుంది. అక్కడ స్కాట్లాండ్, జెర్సీ, డెన్మార్క్ వంటి బలమైన జట్లతో పోటీపడి టాప్–2లో నిలిస్తే గ్లోబల్ క్వాలిఫయర్ ద్వారా 2028లో ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వేదికలుగా జరగబోయే ప్రధాన టీ20 వరల్డ్ కప్‌నకు పోర్చుగల్ అర్హత సాధించవచ్చు. బిగ్‌బాష్ లీగ్, ఐపీఎల్, అంతర్జాతీయ క్రికెట్‌లో విశేష అనుభవం ఉన్న మోసెస్ హెన్రిక్స్ సారథ్యంలో అసోసియేట్ దేశమైన పోర్చుగల్ క్రికెట్ ఎలాంటి ప్రదర్శన చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది.


## ఢిల్లీ క్యాపిటల్స్‌లోకి హార్దిక్ పాండ్యా?


ఐపీఎల్ 2027 మినీ వేలానికి ముందు టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్, ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా ట్రేడింగ్ హాట్ టాపిక్‌గా మారింది. హార్దిక్ ట్రేడింగ్ గురించి పూటకో వార్త తెరపైకి వస్తుంది. పేలవ ప్రదర్శన నేపథ్యంలో ముంబై ఇండియన్స్‌ను వీడేందుకు హార్దిక్ పాండ్యా సిద్ధమవ్వగా.. అతన్ని తీసుకునేందుకు ఫ్రాంచైజీలు ఆసక్తి చూపిస్తున్నాయి. మరోవైపు హార్దిక్ పాండ్యాను అడ్డుపెట్టుకొని తమకు కావాల్సిన ఆటగాళ్ల కోసం ఆయా ఫ్రాంచైజీలతో ముంబై ఇండియన్స్ సంప్రదింపులు జరుపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో రోజుకో ఫ్రాంచైజీలో హార్దిక్ పాండ్యా చేరుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.ముందుగా చెన్నై సూపర్ కింగ్స్‌తో హార్దిక్ పాండ్యా ట్రేడ్ డీల్స్ జరిపిన ముంబై ఇండియన్స్ ఆ తర్వాత సన్‌రైజర్స్ హైదరాబాద్, లక్నో సూపర్ జెయింట్స్, కేకేఆర్‌తో చర్చలు జరిపినట్లు ప్రచారం జరిగింది. హార్దిక్ పాండ్యా తన పాత ఫ్రాంచైజీ గుజరాత్ టైటాన్స్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించాడని, అతన్ని తీసుకునేందుకు ఆఫ్రాంచైజీ కూడా సుముఖత వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చాయి. కానీ హార్దిక్ పాండ్యా కెప్టెన్సీ అడగడంతో అతని ట్రేడ్ డీల్‌ను తిరస్కరించినట్లు తెలుస్తోంది. తాజాగా ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులోకి చేరేందుకు హార్దిక్ పాండ్యా సిద్ధమయ్యాడని సోషల్ మీడియా వేదికగా ప్రచారం జరుగుతోంది. ఎక్స్ వేదికగా హార్దిక్ పాండ్యా ఫొటోను ఢిల్లీ క్యాపిటల్స్ షేర్ చేయడం ఈ వార్తలకు బలం చేకూరుస్తోంది. గాయంతో భారత జట్టుకు దూరమైన హార్దిక్ పాండ్యా.. ప్రస్తుతం బెంగళూరులోని బీసీసీఐ సీఓఈలో రిహాబిలిటేషన్ తీసుకుంటున్నాడు. పూర్తి ఫిట్‌నెస్ సాధించడానికి కష్టపడుతున్నాడు. అయితే ఢిల్లీ క్యాపిటల్స్ మహిళల జట్టు ఆల్‌రౌండర్ మిన్ను మణి కూడా సీఓఈలోనే రిహాబిలిటేషన్ తీసుకుంటుంది.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# సినిమా







## గతంలో జరిగిన తప్పులకు క్షమించండి

తెలుగు ఫిల్మ్ అండ్ టీవీ డ్యాన్సర్స్, డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార వేడుకలో ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ చేసిన వ్యాఖ్యలు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. గతంలో ఫిల్మ్ ఛాంబర్, ఫెడరేషన్‌తో తలెత్తిన విభేదాలు మరియు వివాదాల పట్ల జానీ మాస్టర్ బహిరంగంగా క్షమాపణలు కోరారు. గత కాలపు పొరపాట్లను పక్కనపెట్టి మళ్లీ ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించుకున్నామని, కొంతకాలం అసోసియేషన్‌కు దూరంగా ఉన్నప్పటికీ మళ్లీ అందరితో కలిసి పనిచేసేందుకు వచ్చానని ఆయన స్పష్టం చేశారు. ఇకపై అందరం ఒకే కుటుంబంలా కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నిర్మాతలు ఇచ్చే పారితోషికాలు డ్యాన్సర్లకు పూర్తిగా అందడం లేదనే తీవ్ర ఆవేదనతోనే గతంలో తాను మాట్లాడాల్సి వచ్చిందని ఆయన వెల్లడించారు. ఇదే అంశంపై మెగాస్టార్ చిరంజీవిని కలిసినప్పుడు, ఆయన ఎంతో సానుకూలంగా స్పందించి సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని సలహా ఇచ్చినట్లు తెలిపారు. ఆ సమయంలో తన మాటల ద్వారా ఎవరికైనా మనస్తాపం కలిగి ఉంటే, లేదా తెలిసీ తెలియక ఏవైనా పొరపాట్లు జరిగి ఉంటే పెద్ద మనసుతో క్షమించాలని ఇండస్ట్రీ పెద్దలను జానీ మాస్టర్ కోరారు. తండ్రి కోప్పడినా చివరికి పిల్లలను దగ్గరకు తీసుకున్నట్లే, సినీ పరిశ్రమ పెద్దలు మరియు నిర్మాతల మండలి డ్యాన్సర్ల అసోసియేషన్‌ను కలుపుకొని ఆదరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మిస్సింగ్ మేఘన..పిల్లపిల్ల పిల్ల సాంగ్ రిలీజ్

టాలీవుడ్ చలనచిత్ర పరిశ్రమలో ప్రయోగాత్మక చిత్రాలతో పాటు సరికొత్త కథాంశాలతో ప్రేక్షకులను అలరించేందుకు వస్తోన్న తాజా థ్రిల్లర్ చిత్రం 'మిస్సింగ్ మేఘన'. ఫస్ట్ కాపి మూవీస్ మరియు కేడి / కో సంయుక్త బ్యానర్లపై పంచుమర్తి నరేష్ బాబు నిర్మాతగా వ్యవహరిస్తోన్న ఈ చిత్రానికి వాచస్పతి దర్శకత్వం వహిస్తున్నారు. రామ్ కార్తీక్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో అమ్ము అభిరామి, వైదిక సెంజాలియా, అంకిత్ కొయ్య తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలు మరింత జోరందుకున్నాయి. సినిమాలోని ఫస్ట్ సింగిల్ అయిన 'పిల్ల పిల్ల పిల్ల' లిరికల్ సాంగ్ లాంచ్ ఈవెంట్‌ను టాలీవుడ్ ప్రముఖ లెజెండరీ ప్రొడ్యూసర్ సురేష్ బాబు ప్రారంభించారు. రామానాయుడు స్టూడియోస్‌లో జరిగిన ఈ వేడుకకు నైపుణ్యం కలిగిన సినీ ప్రముఖులు, చిత్ర యూనిట్ సభ్యులు మరియు నిర్మాత బెక్కం వేణుగోపాల్ హాజరయ్యారు. సురేష్ బాబు తన గో÷–డలెన్ హ్యాండ్‌తో పాటను విడుదల చేసి చిత్ర బృందానికి ఘన విజయం సాధించాలని అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా దర్శకుడు వాచస్పతి మాట్లాడుతూ, సురేష్ ప్రొడక్షన్స్ కి ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఉన్న ప్రత్యేక స్థానం గురించి కొనియాడారు. తమ సినిమా ఫస్ట్ సాంగ్ సురేష్ బాబు గారి చేతుల మీదుగా లాంచ్ కావడం ఎంతో ఆనందంగా ఉందని, నన్ను నమ్మి అవకాశం కల్పించిన నిర్మాత నరేష్ బాబుకు, కో–ప్రొడ్యూసర్ శ్రీనివాస్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ చిత్రంలో అద్భుతమైన పాటలు అందించిన సంగీత దర్శకుడు ఆర్.ఆర్. ధ్రువన్‌కు మరియు ఈ పాటకు ప్రాణం పోసిన ప్రముఖ గాయకుడు జావేద్ అలీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నిర్మాత నరేష్ బాబు మాట్లాడుతూ, తమ సినిమా ప్రారంభోత్సవం కూడా రామానాయుడు స్టూడియోలోనే జరిగిందని, ఇప్పుడు అదే స్టూడియోలో లెజెండరీ ప్రొడ్యూసర్ సురేష్ బాబు చేతుల మీదుగా మొదటి పాట విడుదల కావడం సెంటిమెంట్‌గా చాలా సంతోషాన్నిస్తోందన్నారు. గతంలో వచ్చిన 'తంత్ర' సినిమా మ్యూజికల్ ఎంతటి విజయం సాధించిందో, ఈ సినిమా సంగీతం మరియు కథ కూడా అంతకంటే గొప్ప విజయాన్ని అందుకుంటాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సంగీత దర్శకుడు ఆర్.ఆర్. ధృవన్ మాట్లాడుతూ, ఈ బ్యానర్‌లో తాను చేస్తున్న రెండవ సినిమా ఇదనీ, తానే స్వయంగా పాట రాసి, సంగీతం అందించి, తన ఫేవరెట్ సింగర్ జావేద్ అలీతో పాడించడం మరపురాని అనుభూతి అని తెలిపారు. చక్కని థ్రిల్లర్ అంశాలతో రూపొందిన ఈ చిత్రం ప్రేక్షకులందరినీ ఖచ్చితంగా అలరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ చిత్రంలో గోపరాజు రమణ, వెంప కాశి, కౌశిక్, మహిపాల్, రుచిత, నళిని, శ్రీనివాస్, అజీమ్, పండు తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# 'స్మార్ట్' రేషన్.. పక్కా ఇల్లు

## నల్గొండలో 'సంక్షేమ' విప్లవం !

### 9 భద్రత ఫీచర్లతో స్మార్ట్ రేషన్ కార్డులు

### సీఎం నుండి సాధారణ పౌరుని వరకు సన్నబియ్యమే తింటున్నారు

### రాబోయే రోజుల్లో పేదలకు మరిన్ని సంక్షేమ పథకాలు

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

రాబోయే కాలంలో పేదవారికి మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్గొండ కలెక్టరేట్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్ లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నీలగిరి మహిళా సమాఖ్య పెట్రోల్ బంకు ను ప్రారంభించడం జరిగిందని, సూపర్ మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, అలాగే గొల్లగూడలో 552 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేసి పేదవారిచే గృహప్రవేశం చేపయించి సొంత ఇంటి కల నెరవేర్చడం జరిగిందని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదవారికి తెల్ల రేషన్ కార్డు ఇవ్వడంతోపాటు,కొత్త సభ్యులను రేషన్ కార్డులలో చేర్చామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సంగారెడ్డిలో ప్రారంభమైన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 3.40 కోట్లమందికి ప్రతి ఒక్కరికి కేజీ 50 రూపాయలు పైగా విలువ చేసే నాణ్యమైన 6 కేజీల సన్న బియ్యం ఉచితంగా ఇవ్వడం జరుగుతున్నదని, రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి సాధారణ పౌరుడి వరకు సన్న బియ్యం తింటున్నారని, రేషన్ కార్డు జారీ ప్రక్రియ నిరంతర ప్రక్రియ అని, రేషన్ కార్డు లేని వారు దరఖాస్తు చేసుకున్న రెండు రోజుల్లోనే విచారణ





చేసి లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని తెలిపారు. నల్గొండ జిల్లాలో నూతనంగా 81279 రేషన్ కార్డులు ఇవ్వడం ద్వారా 2,38,171 మందికి లబ్ది చేకూరిందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదవారికి అవసరమైన రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు,ఉచిత బస్సు ప్రయాణం ఉచిత విద్యుత్ రైతు భరోసా లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలు 12 వేల కోట్ల రూపాయలను ఆదా చేసుకోవడం జరిగిందని, నల్లగొండ జిల్లాలో మొదటి సంవత్సరం నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందని, రెండవ విడత 2500 చొప్పున ఇండ్లు మంజూరు అయ్యాయని, ఇంకా కావాలంటే ఎన్నైనా మంజూరు చేయించి నల్గొండ జిల్లాను గుడిసెలు లేని జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తానని, అలాగే జిల్లాలో ప్రతి ఎకరానికి సాగు నీరు అందించేలా ప్రాజెక్ట్ లు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. నల్గొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు అర్హత ఉండాలంటే రేషన్ కార్డు ఉండాలని, ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందని. తెలిపారు. ప్రతి రేషన్ కార్డుదారుకు సన్న బియ్యం ఇస్తున్నామని చెప్పారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత పది ఏండ్లు రేషన్ కార్డులు ఇవ్వలేదని, ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు, ప్రభుత్వం ప్రతి ఒక్కరూ తినేలా సన్న బియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నకిలీ రేషన్ కార్డులు తయారు చేసేందుకు వీలు లేకుండా 9 రకాల భద్రత ఫీచర్స్ తో స్మార్ట్ రేషన్ కార్డులు రూపొందించడం జరిగిందని, జిల్లాలో 1051 రేషన్ దుకాణాల ద్వారా 5.41 రేషన్ కార్డు ల లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి 6 కేజీల చొప్పున ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని జులై,ఆగస్టు,సెప్టెంబర్ మూడు మాసాలకు సంబంధించి బియ్యం పంపిణీ చేసామని వివరించారు. అనంతరం మంత్రి,ఎంపీ,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల చేతులమీదుగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ సి శంకర్ నాయక్, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎస్పీ శరత్ చంద్ర పవార్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ హఫీజ్ ఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డిఓ అశోక్ రెడ్డి డి.ఎస్.ఓ వెంకటేశ్వర్లు, డిఎం రాంపతి నాయక్, చౌకధర దుకాణాల డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ డిఎల్పిఓ శంకర్ నాయక్‌కు ఉత్తమ అవార్డు ప్రదానం



అక్షరకలం దేవరకొండ

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నల్గొండ పరేడ్ గ్రౌండ్‌లో దేవరకొండ డివిజనల్ పంచాయతీ అధికారి జె. శంకర్ నాయక్ 'ఉత్తమ అవార్డు' అందుకున్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి, పారదర్శక పాలన, పారిశుద్ధ్య నిర్వహణలో అందించిన విశేష సేవలకు గాను ఆయనకు ఈ గుర్తింపు లభించింది. రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి, కలెక్టర్ బి. చంద్రశేఖర్, డిపిఓ తరుణ్ చక్రవర్తిల చేతుల మీదుగా ఆయన ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా డివిజన్ పంచాయతీ కార్యదర్శులు, అధికారులు ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళా సాధికారతకు ప్రభుత్వం అన్ని విధాల తోడ్పాటు -- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



అక్షరకలం నల్గొండ

నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని గంధం వారి గూడెంలో రూ.3.50 కోట్ల వ్యయంతో నీలగిరి జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'నీలగిరి మహిళా శక్తి పెట్రోల్ పంపు'ను రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శనివారం ప్రారంభించారు. అలాగే రూ.2 కోట్ల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్న సూపర్ మార్కెట్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడేందుకు వడ్డీ లేని రుణాలు, బ్యాంకు లింకేజీలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, బస్సులు, సోలార్ యూనిట్లు, రైస్ మిల్లులు, పెట్రోల్ పంపుల నిర్వహణ వంటి వ్యాపారాలకు ప్రభుత్వం పూర్తి తోడ్పాటు అందిస్తోందని తెలిపారు. జిల్లాలో మహిళా సంఘాలకు ఇప్పటివరకు రూ.1,142 కోట్ల బ్యాంకు రుణాలు అందించారు. ల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోనే ఇది 3వ మహిళా శక్తి పెట్రోల్ పంప్ అని, మహిళలను కోటీశ్వరులుగా చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ప్రతినిధులు ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# బస్సు ఢీకొని 21 నెలల చిన్నారి మృతి

అక్షర కలం : నకిరేకల్ నియోజకవర్గం

బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా వాహనం నడపడంతో 21 నెలల చిన్నారి మృతి చెందిన విషాద ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం తుమ్మలగూడెం (ఇంద్రపాలనగరం) గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం ఉదయం సుమారు 7:30 గంటల సమయంలో గ్రామానికి చెందిన ఈర్లపల్లి మురళి తన పెద్ద కుమార్తె ఈర్లపల్లి శ్రేష్ఠజ్ఞ మాన్సినిని బస్సు ఎక్కించేందుకు తీసుకువచ్చారు. అదే సమయంలో ఆయన 21 నెలల చిన్న కుమార్తె ఈర్లపల్లి అభిజ్ఞతార కూడా బస్సు సమీపానికి వచ్చింది. ఆ సమయంలో బస్సు డ్రైవర్ అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా వాహనం నడపడంతో చిన్నారిని ఢీకొట్టినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం బస్సు చిన్నారిపై నుంచి వెళ్లడంతో తీవ్ర గాయాలై ఆమె అక్కడికక్కడే మృతి చెందిందని తెలిపారు. ఘటనపై చిన్నారి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు రామన్నపేట ఎస్సై సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు...



## రేషన్ షాపుల్లో 14 రకాల నిత్యావసరాలు పంపిణీ చేయాలి --సిపిఎం డిమాండ్

అక్షరకలం బిబినగర్



?రేషన్ షాపుల ద్వారా నిరుపేదలకు బియ్యంతో పాటు 14 రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీబీనగర్ మండల కేంద్రంలో జరిగిన పార్టీ పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ?14 రకాల సరుకుల పంపిణీ: బియ్యంతో పాటు నూనె, చక్కెర, టీపొడర్, కందిపప్పు, శనగపప్పు, పెసరపప్పు, గోధుమలు, గోధుమపిండి, కోడిగుడ్లు, మిల్లెట్స్, చింతపండు, పసుపు, కారం, ఉప్పు, కొబ్బరి నూనె ఉచితంగా లేదా రాయితీపై అందించాలన్నారు. ?డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు: గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలను తక్షణమే పూర్తి చేసి అర్హులైన పేదలకు కేటాయించాలి. ?ఇందిరమ్మ ఇండ్ల స్థలాలు: అర్హులకు రెండవ విడత ఇందిరమ్మ ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించుకోవడానికి రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి బండారు శ్రావణ్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి గాడి శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి ఓవల్దాస్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఇంట కాంతుల పండగ

### గొల్లగూడలో 552 కుటుంబాల సొంతింటి కల నెరవేర్చిన మంత్రి కోమటిరెడ్డి

### సొంత నిధుల నుంచి ప్రతి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం ప్రకటన

### నల్గొండ నగర అభివృద్ధికి 2 వేల కోట్లు

### త్వరలో ఇల్లు రాని పేదలకు 75 గజాల స్థలంతో రూ.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు

### రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం



ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

పేదల చిరకాల స్వప్నమైన సొంతింటి కలను సాకారం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన నల్గొండ పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన 80వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న అనంతరం నల్లగొండ పట్టణంలోని గొల్లగూడ ప్రాంతంలో నిర్మించిన 552 డబుల్ బెడ్‌రూం ఇండ్లను ప్రారంభించడమే కాకుండా, లబ్ధిదారులతో గృహప్రవేశం చేయించారు. అంతేకాక అక్కడే ఏర్పాటుచేసిన సమావేశంలో లబ్ధిదారులందరికీ ఇంటి కేటాయింపు ఉత్తర్వులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 552 మంది లబ్ధిదారులకు ప్రతి కుటుంబానికి ఇంటి అవసరాల కోసం రూ.10 వేల చొప్పున తన సొంత నిధులతో ఆర్థిక సాయం అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు.గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలివేసిన డబుల్ బెడ్‌రూం ఇళ్లకు మరమ్మతులు చేయించి పేదలకు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇళ్లతో పాటు సీసీ రోడ్లు, డ్రైనేజీ, నీటి కనెక్షన్లు వంటి మౌలిక వసతులను కూడా కల్పించామని చెప్పారు. పేదలకు మేలు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, రేషన్ కార్డుల వంటి పథకాలను అమలు చేస్తున్నదని మంత్రి తెలిపారు. నల్లగొండ గొల్లగూడ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో 143 మంది మైనార్టీలకు ఇళ్లు కేటాయించినట్లు తెలిపారు. తాను బతికున్నంతకాలం ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటానని, తనకు చేతనైనంతవరకు పేదలకు సహాయం చేస్తానని మంత్రి తెలిపారు.ఇళ్లు పొందిన లబ్ధిదారులు త్వరగా గృహప్రవేశాలు చేసుకుని సొంతింటిలో ఆనందంగా జీవించాలని కోరారు. గొల్లగూడ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలో రేషన్ షాపు, సూపర్ బజార్ ప్రజలకు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు.ఇండ్లు రాని అర్హులైన వారు తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. నల్లగొండ పట్టణంలో ప్రతి వీధిలో సీసీ రోడ్లు నిర్మిస్తున్నామని, సుమారు రూ 900 కోట్లతో ఔటర్ రింగ్ రోడ్డు పనులు పురోగతిలో ఉన్నాయని, మరో వెయ్యి కోట్లతో పట్టణంతోపాటు, చుట్టుపక్కల, మొత్తం రూ.2 వేల కోట్లతో నల్లగొండ పట్టణాన్ని రోడ్లు, డ్రైన్లు, తాగునీటి పనులతో అభివృద్ధి చేయనున్నామని, రాబోయే రెండున్నర సంవత్సరాల్లో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని వెల్లడించారు. నల్గొండ కార్పొరేషన్ లో ఇండ్లు రాని, అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇచ్చేందుకుతిప్పర్తి--మునుగోడు రోడ్డు, మిర్యాలగూడ రోడ్డు, దుప్పలపల్లి రోడ్డు, దేవరకొండ రోడ్డు లలో స్థలాలను పరిశీలించడం జరిగిందని, అర్హులైన పేదలకు 75 గజాల స్థలం ఇచ్చి రూ.5 లక్షలతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు.గత ఏడాది సుమారు 700 మంది లబ్ధిదారులకు రూ.5 లక్షల చొప్పున ఇళ్లు నిర్మించి ఇచ్చామని చెప్పారు. నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని ఎస్ ఎల్ బి సి వద్దరూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌నల్లగొండలో అన్ని వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు 2,500 మంది విద్యార్థులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. నల్గొండ పార్లమెంట్ సభ్యులు రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ 552 ఇందిరమ్మ ఇళ్లకు గృహప్రవేశాలు చేయించడం అభినందనీయమని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేక శ్రద్ధతో ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయించారని తెలిపారు.ఇంకా ఇళ్లు రాని అర్హుల కోసం నల్లగొండ నగరానికి నాలుగు వైపులా స్థలాలను పరిశీలిస్తున్నామని, మిగిలిన లబ్ధిదారులకు కూడా ఇళ్లు నిర్మించి అందిస్తామని చెప్పారు. ఎంపీ నిధులతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నివాస ప్రాంతంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న పేదల కలను సాకారం చేసేందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఈ ప్రాంతంలో 24 బ్లాకుల్లో 552 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి అందిస్తున్నామని చెప్పారు.మొత్తం ఆరు ఎకరాల విస్తీర్ణంలో రూ.36 కోట్ల వ్యయంతో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇళ్లతో పాటు అవసరమైన మౌలిక వసతులను కల్పించి లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకువచ్చామని పేర్కొన్నారు.పేదల చిరకాల స్వప్నమైన సొంతింటిని స్వాతంత్ర్య దినోత్సవం రోజున అందించడం సంతోషంగా ఉందని, లబ్ధిదారులు ఇళ్లను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయ వీర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆఫీస్ ఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ ,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఆర్డీవో అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడీ లోకి లాల్ రాజ్ కుమార్, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, తహసిల్దార్ పరుశురాం, స్థానిక కార్పొరేటర్ జ్ఞానేశ్వరి, మాజీ జెడ్పిసి గుమ్మల మోహన్ రెడ్డి, గృహ నిర్మాణ అధికారి డి. వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ–సూర్యాపేట–యాదాద్రి

# స్వాతంత్ర్య దినాన "స్వేచ్ఛ" కు సంకెళ్లు

## ఎమర్జెన్సీని తలపిస్తున్న 'ప్రజా పాలన' దౌర్జన్యం!
## పార్టీ ఆఫీస్‌లోకి చొరబడి అరెస్టులు చేయడమేంటి ?
## పోలీసుల తీరుపై మండిపడ్డ సీపీఐ(ఎం), సిఐటియు నేతలు

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం





డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమానికి అడ్డంకులు సృష్టిస్తారనే అపోహతో, సిఐటియు, సీపీఐ (ఎం) నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మండిపడ్డారు. శనివారం సిపిఎం ఆఫీస్ పై జరిగిన దాడిని ఖండిస్తూ సుధాకర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం రోజునే ప్రజల హక్కుల కోసం ప్రశ్నించే నాయకులను అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని ఆయన విమర్శించారు. తమ పార్టీ నాయకులు ఎక్కడా కాంగ్రెస్‌పై, ప్రభుత్వంపై అవమానకరమైన వ్యాఖ్యలు చేయలేదని, ఎవరైనా డబ్బులు తీసుకున్నారని బహిరంగంగా ఆరోపించిన సందర్భం కూడా లేదని స్పష్టం చేశారు. తాము తమ వైఖరిని ప్రకటించామని, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పినప్పటికీ, ప్రభుత్వం లేదా పోలీసులు స్పందించిన తర్వాత పోరాటానికి సంబంధించిన పరిస్థితి మారిందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజలకు సంబంధించిన హక్కులను అడిగే వారిని అరెస్టు చేయడం ప్రజా ప్రభుత్వానికి తగదన్నారు. ముఖ్యంగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇలాంటి చర్యలకు పాల్పడటం మరింత బాధాకరమని అన్నారు.సిఐటియు కార్యాలయంలోకి పోలీసులు ప్రవేశించి నాయకులను అదుపులోకి తీసుకోవడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. అత్యవసర పరిస్థితి కాలంలో కూడా పార్టీ కార్యాలయంలోకి పోలీసులు చొరబడి నాయకులను ఈడ్చుకెళ్లిన దాఖలాలు లేవని వ్యాఖ్యానించారు. అభ్యంతరం ఉంటే కార్యాలయం బయట పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయవచ్చని, రోడ్డుపైకి వచ్చినప్పుడు అరెస్టు చేయవచ్చని, కానీ కార్యాలయంలోకి చొరబడి నాయకులను అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు.డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమానికి ఎలాంటి ఆటంకం కలిగించాలనే ఉద్దేశం తమకు లేదని, కేవలం ప్రజల హక్కులు, సమస్యలపై ప్రశ్నిస్తున్న నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం సమర్థనీయం కాదని పేర్కొన్నారు. పోలీసులు అతి ఉత్సాహాన్ని వీడి ప్రజాస్వామ్య పద్ధతులను పాటించాలని ఆయన డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పుచ్చకాయల నర్సిరెడ్డి మల్లం మహేష్ సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, సీఐటీయూ పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు రవీంద్ర కుమార్ లను అరెస్టు చేయడం జరిగిందని అన్నారు.

### --అక్రమ అరెస్టుల ఖండన..

సిపిఎం కార్యాలయం పై దాడి చేసి అక్రమంగా నాయకులను అరెస్ట్ చేయడానికి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాశం, మండల కార్యదర్శి నలపరాజు సైదులు, కె.వి.పి.యస్ జిల్లా ఉపాధ్యక్షులు గాదె నర్సింహ, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుండాల నరేష్, యస్ యఫ్ ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్, డివిజన్ కార్యదర్శి మారేపాక కిరణ్ లు ఖండించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రశ్నించే వారిని అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. ప్రజా పాలన అని గొప్పలు చెప్పుకోవడం తప్ప ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని ఆరోపించారు.

# ప్రజారోగ్య పరిరక్షణలో ప్రతిభ

-- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆహార పరిరక్షణ అధికారికి ప్రశంసాపత్రం

అక్షరకలం నల్గొండ



80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నల్గొండ జిల్లా ఆహార పరిరక్షణ అధికారి డా. ఎన్. శివశంకర్ రెడ్డి, ఉత్తమ జిల్లా అధికారి విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ప్రశంసా పురస్కారానికి ఎంపికయ్యారు. ఆహార పరిరక్షణ విభాగంలో ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందేలా విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ఆహార భద్రతా ప్రమాణాల అమలు, తనిఖీలు, నిబంధనల ఉల్లంఘనలపై చర్యలు మరియు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినందుకు ఆయన సేవలను గుర్తించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, చేతుల మీదుగా డా. ఎన్. శివశంకర్ రెడ్డి ప్రశంసాపత్రం అందుకున్నారు. ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా ఆహార పరిరక్షణ రంగంలో డా. ఎన్. శివశంకర్ రెడ్డి చేస్తున్న కృషిని జిల్లా పరిపాలన విభాగం అభినందించింది.

# సిపిఎం బీబీనగర్ పట్టణ కార్యదర్శి గా బండారు శ్రీరాములు ఎన్నిక

అక్షరకలం బిబినగర్



సిపిఎం బీబీనగర్ పట్టణ కార్యదర్శిగా బండారు శ్రీరాములు శనివారం జరిగిన పట్టణ కమిటీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ బీబీనగర్ పట్టణంలో సిపిఎం పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని అన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మండల కార్యదర్శి బండారు శ్రావణ్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మాజీ పట్టణ కార్యదర్శి ఓవల్దాస్ సతీష్, పట్టణ కమిటి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

అక్షర కలం, చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల లింగస్వామి జెండాను ఎగురవేసి గౌరవ వందనాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందుగుల బాలకృష్ణ,ముద్దంగుల నరసింహ,మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు చిలువేరు కృష్ణ,జక్కిడి చంద్రారెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ కిషన్ నాయక్,ఉప్పల కృష్ణ,రాచకొండ రమేష్ బాబు,చేనేత సహకార సంఘం అధ్యక్షులు చిలుకూరి శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు చిలువేరు శంకర్,చింతల సత్యనారాయణ,నీళ్ల శంకర్,బీసీ సెల్ మాజీ మండల అధ్యక్షులు యాదయ్య,మారగొని శంకర్,గునిగంటి రాజు,జక్కల యాదయ్య, కడారి యశ్వంత్ యాదవ్,గుండుమల్ల బాలకృష్ణ,చిలువేరు నరసింహ,వలిగొండ మాధవులు, ఎర్రోళ్ల ముత్తయ్య,అజిత్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితర ులు,పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో ప్రజలంతా భాగస్వాములు కావాలి

-- నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

అక్షరకలం నల్గొండ

అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలను ప్రజల మరింత చేరువకు తీసుకువెళ్లి జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్ పిలుపునిచ్చారు. 80వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా శనివారం అయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో త్యాగదనుల శ్రమ ఫలితంగా మనకు స్వతంత్రం సిద్ధించిందని,మనందరం స్వతంత్ర ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఉందని అన్నారు .ప్రస్తుతం భారతదేశం వివిధ రంగాలలో పరుగులు పెడుతున్నదని, అంతేకాక దేశంలో చిన్నవయసు. ఉన్న వారు ఎక్కువగా ఉన్న దేశంగా ఉందని, దీన్ని అవకాశంగా తీసుకొని మరింత అభివృద్ధి సాధించేందుకు మనమందరం దేశానికి సహకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నదని, అయితే జిల్లాలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలందరూ అభివృద్ధిలో భాగస్వాములై ప్రభుత్వ అభివృద్ధి ,సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువకు తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ ప్రేఎం కరణ్ రెడ్డి, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి దశరథ్, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు.



# నీటి సంరక్షణలో "నల్గొండ సువర్ణాధ్యాయం"

## జాతీయ స్థాయిలో పురస్కారాల పంట!
## రూ. 2 కోట్ల నగదు బహుమతిని అందించిన కేంద్ర ప్రభుత్వం
## డిఆర్డిఓ శేఖర్ రెడ్డి కృషికి ప్రశంసలు
## ఐఈసీ నోడల్ ఆఫీసర్ నర్సింహారావుకు 'ఉత్తమ అవార్డు'

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం



ప్రజాసంక్షేమం, సమర్థ పరిపాలనలో జిల్లాను ఎల్లప్పుడూ ప్రథమ స్థానంలో నిలుపుతూ నల్గొండ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ( డిఆర్డిఓ) వై. శేఖర్ రెడ్డి మరో అరుదైన మైలురాయిని అందుకున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన "జల సంచయ్ – జన్ భాగీదారి" ( జె ఎస్ జె బి ) కార్యక్రమంలో నల్గొండ జిల్లా చూపిన అత్యుత్తమ ప్రతిభకు గాను 2025–26 సంవత్సరానికి జాతీయ స్థాయి పురస్కారం దక్కింది. ఈ పురస్కారంతో పాటు కేంద్ర ప్రభుత్వం జిల్లాకు ఏకంగా రూ. 2 కోట్ల భారీ నగదు బహుమతిని కూడా ప్రకటించి గౌరవించింది.

### -రాష్ట్రంలోనే 2వ స్థానం..

డిఆర్డిఓ శేఖర్ రెడ్డి పర్యవేక్షణ, ప్రణాళికాబద్ధమైన కృషి ఫలితంగా 2026–27 సంవత్సరానికి సంబంధించి నల్గొండ జిల్లా నీటి నిల్వ పనుల్లో విప్లవాత్మక మార్పులు సాధించింది. ఏకంగా 1,31,047 పనులను అధికారిక పోర్టల్‌లో విజయవంతంగా అప్‌లోడ్ చేసి, తెలంగాణ రాష్ట్రంలోనే నల్గొండ జిల్లాను రెండవ స్థానంలో నిలబెట్టారు.

### కూలీలు, విద్యార్థులతో 'జల విప్లవం...

జల సంరక్షణను కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ఒక ప్రజా ఉద్యమంగా మలచడంలో జిల్లా యంత్రాంగం విజయం సాధించింది. క్షేత్రస్థాయిలో చేపట్టిన ముఖ్యమైన కార్యక్రమాలు.?ఉపాధి హామీ కూలీలకు అవగాహన. గత వేసవిలో మే 11 నుండి జూన్ 16 వరకు పని ప్రదేశాల్లో ఉపాధి హామీ కూలీలకు భూగర్భ జలాల పెంపకం, నీటి సంరక్షణ పనుల ఆవశ్యకతపై విస్తృత అవగాహన కల్పించారు. జూన్ 15 నుండి జూలై 12 వరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు నీటి నిల్వ పద్ధతులు, పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించారు.

### -ప్రతిరోజూ రివ్యూలు...

జిల్లాలోని అన్ని ఐకేపీ విబి – జి రామ్ – జి కేంద్రాల ద్వారా ప్రతిరోజూ పనుల పురోగతిపై రివ్యూ తీసకుంటూ, అధికారులను నిరంతరం చైతన్యపరిచారు. అందుకు గాను శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్ లో జరిగిన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ చేతుల మీదుగా ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్నారు.––ఐఈసీ నోడల్ ఆఫీసర్ కు..జల సంచయ్ జన్ భాగీదారి కార్యక్రమంలో సమాచార వ్యాప్తి ( ఐఇసి) ద్వారా ప్రజలను భాగస్వాములను చేయడంలో విశేష సేవలు అందించినందుకు గాను ఐఈసీ నోడల్ ఆఫీసర్, నకిరేకల్ అండ్ నల్గొండ క్లస్టర్ ఏపీడి బి.ఎల్. నర్సింహారావుకు "ఉత్తమ అవార్డు" లభించింది. ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ చేతుల మీదుగా ఉత్తమ ఏపీ డి అవార్డు అందుకున్నారు. కాగా అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది సమష్టిగా శ్రమించి జిల్లాకు ఈ జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చినందుకు జిల్లా ప్రజలు, అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# ఉత్తమ ఉద్యోగిగా కొల్లు బాలకృష్ణ

-- మంత్రి కోమటిరెడ్డి చేతుల మీదుగా పురస్కారం

అక్షరకలం నల్గొండ

పెద్దవూర గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల హాస్టల్ వెల్ఫేర్ అధికారి కొల్లు బాలకృష్ణ ఉత్తమ ఉద్యోగి అవార్డును అందుకున్నారు. ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో 14 ఏళ్లుగా పేద గిరిజన విద్యార్థుల విద్యా వికాసానికి, హాస్టల్ నిర్వహణకు ఆయన అందించిన సేవలకు గాను కలెక్టర్ ఈ అవార్డుకు ఎంపిక చేశారు. 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారం స్వీకరించారు. ఈ సందర్భంగా టీజీఈ జేఏసీ, టీఎన్జీవోఎస్ నాయకులు నాగిళ్ల మురళి, జె. శేఖర్ రెడ్డి, హెచ్ డబ్ల్యు ఓ ల సంఘం నాయకులు భీమగాని రణదీవే, సత్యనారాయణ, గిరిజన అభివృద్ధి అధికారి పి. కమలాకర్ రెడ్డి, ఏటీడీఓ ఎం. శ్రీనివాస్, ఏసీఎంఓ, డి.వి. నాయక్, సహచర హెచ్‌డబ్ల్యూఓలు ఆయనను అభినందించారు.



# వజ్రాల రమేష్ జన్మదిన సందర్భంగా సన్మానించిన రజక సంఘం నాయకులు

–జిల్లా రజక జనసేన యూత్ ప్రధాన కార్యదర్శి వజ్రాల రమేష్,



వనపర్తి ఆగస్టు 15 ప్రతినిధి అక్షర కలం వై రమేష్,

వనపర్తి పట్టణ రజక జనసేన యూత్ ప్రధాన కార్యదర్శి వజ్రాల రమేష్ జన్మదిన సందర్భంగా రజక సంఘం నాయకులు ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలుపుతూ సన్మానించారు. నల్లచెరువు దగ్గర చెట్టు నాటి కార్యక్రమం నిర్వహించారు.అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ రజక సంఘం గౌరవ పెద్దలు, సంఘం సభ్యులు ఆశీర్వదించి నిండు నూరేళ్లు ప్రజాసేవలో ఉండాలని కోరారు.

# ఘనంగా 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...

గద్వాల్ అక్షర కలం ప్రతినిధి



గద్వాల నియోజకవర్గం గద్వాల కేంద్రంలోని దౌదర్ పల్లిలోగ్రామా , అంగన్వాడీ స్కూల్ మరియు డబల్ బెడ్ రూమ్స్ అంగన్వాడీ స్కూల్ దగ్గర మరియు పిల్లిగుండ్ల కాలనిలో అంగన్వాడీ కేంద్రాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా లిమున్సిపల్ కౌన్సిలర్ టిఎన్ఆర్ జగదీశ్ చేతులమీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి యువత స్వాతంత్ర్య సమరయోధుల అడుగుజాడల్లో నడచి రేపటి పౌరుల భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలవాలని అప్పుడే మనం పుట్టిన దేశానికి రుణపడిన వారు అవుతామన్నారు ఈకార్యక్రమంలో అంగన్వాడీ టిచర్ లు ఆయలు మరియు మాజి వార్డ్ కౌన్సిలర్ మొహమ్మెద్, గోపాల్,నాగరాజు ,దౌలన్న , బిల్డర్ , శెంకర్, బాలరంగడు, ఈశ్వర్, బాబు, మణికంఠ, అంజి , సవరన్న , లచ్చి, వంశి ప్రజలు తదితరులు పాల్లోన్నారు.

# అధికారులంటే అలుసా? కలెక్టర్ ఆదేశాలకే దిక్కులేదా?



గద్వాల్ టౌన్ అక్షర కలం:

జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం సమీపంలో రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసిన తాత్కాలిక డబ్బాలు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. మీ సేవ, సిఎస్సి (జూజ), ఆన్‌లైన్ సెంటర్ల పేరిట ఏర్పాటు చేసిన ఈ డబ్బాలను తొలగించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించినప్పటికీ, స్థానికంగా పూర్తిస్థాయిలో అమలు కాకపోవడం వివాదాస్పదంగా మారింది. సమాచారం ప్రకారం తహసీల్దార్ కార్యాలయం పరిసరాల్లో మొత్తం 35 డబ్బాలు ఉండగా, తహసీల్దార్ నోటీసులు జారీ చేసిన తర్వాత వాటిలో కేవలం 4 లేదా 5 డబ్బాలను మాత్రమే అక్కడి నుంచి తొలగించారు. మిగతావి ఇప్పటికీ రోడ్డుపైనే కొనసాగుతున్నాయి. రెవెన్యూ అధికారులు కొన్ని డబ్బాలకు విద్యుత్ కనెక్షన్లు నిలిపివేసినప్పటికీ, యజమానులు వాటిని తొలగించకుండా కొనసాగించడం గమనార్హం. దీంతో జిల్లా కలెక్టర్ ఆదేశాలను కూడా బేఖాతరు చేస్తున్నారా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రోడ్డుపై డబ్బాలు ఉండటంతో తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. అత్యున్నతాధికారి ఇచ్చిన ఆదేశాలు అమలు కాకపోతే స్థానిక అధికారుల చర్యలపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు కఠినంగా వ్యవహరించి, రోడ్డుకు ఇరువైపులా ఉన్న మిగతా డబ్బాలను కూడా తక్షణమే తొలగించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని గట్టు మండల ప్రజలు కోరుతున్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో అట్టహాసంగా స్వాతంత్ర్య వేడుకలు

గద్వాల్ టౌన్ అక్షర కలం:

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పి టి . శ్రీనివాస రావు జాతీయ జెండాను ఎగరవేసి, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బందికి, కుటుంబ సభ్యులకు,జిల్లా ప్రజలకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. మాతృ భూమి కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలేసి బ్రిటిష్ వారితో పోరాడి, మనకు సమకూర్చి పెట్టిన ఈ స్వాతంత్ర్య భారత్ నేటితో 79 వసంతాలను పూర్తి చేసుకుందని, ఈ సందర్భంగా ఆ మహనీయులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యతతో పని చేయ్యాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఒక్కరిని సమానంగా చూడటం, ప్రతి బాధితుడికి న్యాయం చేయగలిగినప్పుడే మనం సాధించుకున్న స్వాతంత్ర్య దేశానికి సార్ధకత అని అన్నారు. కులాలకు, మతాలకు, రాజకీయాలకు అతీతంగా శాంతి భద్రతలను కాపాడుతేనే రాష్ట్రం, దేశం ప్రగతి పథంలో ముందుకు సాగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు తన పని నీ మెరుగుపరుచుకుంటూ ముందుకెళ్లాలని, ప్రజలు, ప్రభుత్వం పోలీస్ శాఖ నుండి ఆశిస్తున్న అంచనాలను అందుకోవాలని, మన విధులను అంకితభావంతో నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు.



# అంగన్వాడి హెల్పర్ పావనికి కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం

గద్వాల్ అక్షర కలం ప్రతినిధి

జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ చేతుల మీదుగా ఐసీడీఎస్ ప్రాజెక్ట్ చింతల్ పేట సెక్టార్ తూర్పు దౌదర్పల్లి - 3 పరిధిలో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడి హెల్పర్ పావని ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. అంగన్వాడి కేంద్రంలో తనకు అప్పగించిన విధులను బాధ్యతగా నిర్వర్తిస్తూ, చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందుతున్న సేవల్లో చురుగ్గా పాల్గొంటూ పావని అంకితభావంతో పనిచేస్తున్నారు. అంగన్వాడి కేంద్రం పరిశుభ్రత, చిన్నారుల సంరక్షణ, పౌష్టికాహారం పంపిణీ తదితర కార్యక్రమాల్లో ఆమె చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధను అధికారులు గుర్తించారు. పావని పనితీరును గుర్తించిన అంగన్వాడి పిడి సునంద సిడిపిఓ రాజేశ్వరి, సూపర్వైజర్ వాహిని, అంగన్వాడి టీచర్స్ రాధిక, నాగ శేషమ్మ తదితరులు ఆమె సేవలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. విధుల పట్ల పావని చూపుతున్న నిబద్ధత, సమయపాలన, సేవాభావం గురించి కలెక్టర్‌కు తెలియజేయడంతో ఆమె




పనితీరును గుర్తించి ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, పౌష్టికాహార, ఆరోగ్య అవగాహన, ప్రీ-స్కూల్ విద్యా కార్యక్రమాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేందుకు అంగన్వాడి సిబ్బంది ఎంతో కీలకంగా పనిచేస్తున్నారని తెలిపారు. విధుల్లో ప్రతిభ కనబరిచే సిబ్బందిని గుర్తించి ప్రోత్సహించడం ద్వారా మరింత ఉత్సాహంతో సేవలు అందించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం తనకు ఎంతో ఆనందంగా, గర్వంగా ఉందని అంగన్వాడి హెల్పర్ పావని తెలిపారు. తన పనిని గుర్తించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన సీడీపీఓ రాజేశ్వరి, సూపర్వైజర్ వాహిని, అంగన్వాడి టీచర్ రాధికలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రశంస తనకు మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా అంగన్వాడి కేంద్రానికి వచ్చే చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు మెరుగైన సేవలు అందించేందుకు అంకితభావంతో పనిచేస్తానని పావని పేర్కొన్నారు. కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న పావనిని ఐసీడీఎస్ అధికారులు, అంగన్వాడి సిబ్బంది, సహచరులు అభినందించారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచే సిబ్బందికి లభించే ఇలాంటి గుర్తింపులు ఇతర ఉద్యోగులకు కూడా స్ఫూర్తిగా నిలుస్తాయని పలువురు పేర్కొన్నారు.

# ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

అక్షర కలం సిద్దిపేట ఆగష్టు 15:



సిద్దిపేట నియోజకవర్గం లోని నంగునూరు మండలం నర్మేట గ్రామంలో ఏర్పాటైన ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఫ్యాక్టరీ ప్రారంభం నుంచి ఇప్పటివరకు 50,000 వేల మెట్రిక్ టన్నుల ఎఫ్ఎఫ్ బిని ప్రాసెస్ చేసి రికార్డు సాధించామని తెలిపారు. సిబ్బంది ప్రమాదాలకు తావు లేకుండా అప్రమతంగా పనిచేయాలని సూచించారు.

# నంగునూర్, మండలం సిద్దన్నపేట మార్కెట్ కమిటీ కార్యాలయంల్లో జాతీయ జెండా ఆవిష్కరణ



అక్షర కలం సిద్దిపేట ఆగష్టు 15:

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నంగునూర్ మండలం సిద్దన్నపేట మార్కెట్ కమిటీ కార్యాలయంల్లో జాతీయ జెండా ఆవిష్కరణ శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ దేవులపల్లి యాదగిరి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ పతాకానికి వందనం చేశారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి, జాతీయ సమైక్యత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడటం వల్లే మనకు స్వాతంత్ర్యం లభించిందన్నారు.వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని అన్నారు.అంతే కాకుండా ఈ ప్రజా ప్రభుత్వం రైతులు, కార్మికులు, వ్యాపారులు, ఉద్యోగులు సహా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరేలా కృషి చేయాల్సిన బాధ్యత మార్కెట్ కమిటీ పాలకవర్గంపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బుస్స రాజశేఖర్, డైరెక్టర్లు, సెక్రటరీ స్వామి విజయ్ కుమార్, అశోక్, లక్ష్మి, మహిపాల్ రెడ్డి, భూపతి రెడ్డి, నాగరాజు, నాయకులు పర్షరం, రాజేష్, జయంత్, గణేష్, మహేందర్ రెడ్డి, చింతల రాజు,జక్కుల నాగరాజు, స్వామి, వెంకటయ్య, సంపత్,పంతం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ సిద్దిపేట జిల్లా కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ

అక్షర కలం సిద్దిపేట ఆగష్టు 15:




దేశం 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా కార్యాలయంలో జాతీయ జెండాను బీజేపీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు తోడుపునూరి వెంకటేశం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించిన మహనీయుల త్యాగాలను ప్రతి భారతీయుడు స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. దేశ సమగ్రత, భద్రత, అభివృద్ధి కోసం ప్రతి పౌరుడు బాధ్యతతో ముందుకు సాగాలని, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచంలో అగ్రగామి దేశంగా ఎదుగుతోందని పేర్కొన్నారు.అమర వీరుల ఆశయాల సాధనకు యువత ముందుండాలని, దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను అలవర్చుకోవాలని ఆయన సూచించారు. అనంతరం పార్టీ కార్యకర్తలు కలిసి జాతీయ గీతాన్ని ఆలపించి స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సుభాష్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుంగ కనకయ్య, జిల్లా కార్యాలయ కార్యదర్శి గుండ్ల జనార్దన్,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు మల్లన్నగారి బిక్షపతి,జిల్లా కార్యదర్శి బాబు,జిల్లా మీడియా ఇంచార్జి గొనె మార్కండేయులు,సిద్దిపేట వన్ టౌన్ అధ్యక్షులు కాసనగొట్టు సంతోష్, సిద్దిపేట టూ టౌన్ అధ్యక్షులు బాసంగారి వెంకట్, రాష్ట్ర మహిళ మోర్చా కార్యదర్శి ఉమారెడ్డి,కెమ్మసారం సంతోష్, బొడ్డు సునీల్, మోకిడి కిషోర్, మహేందర్, అరిగే యాదగిరి, గందే సంతోష్,బిజెవైఎం నాయకులు ప్రశాంత్, ప్రణయ్,యాదం రావు, భాషా శ్రీకాంత్,దాన గణేష్, పవన్, వెంకట్ రావు, ప్రసాద్,నరహరి, ఎలుక ఎల్లం, వినోద,కంది విజయ, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మరికల్‌లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు :



(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు,15)

మరికల్ మండల కేంద్రంలో శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో జెండావిష్కరణ కార్యక్రమం మరికల్ ఎస్సై గాయత్రి ఆధ్వర్యంలో పతకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం , సిఐ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం జిల్లా పరిషత్ బాలిక పాఠశాల విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్ను పంపిణీ నిర్వహించారు. అదేవిధంగా మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రామ్ కోటి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో పృథ్వీరాజ్ జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. మరికల్ మండల కేంద్రంలో వివిధ ప్రభుత్వ, ప్రవేట్ సంస్థలపై జాతీయ పథకాలు రెపరెపలాడయా మరికల్లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు రహదారిపై ప్రభాత్ బెర్రీ ర్యాలీ కార్యక్రమం నిర్వహించి, స్వాతంత్ర సమరంలో పోరాటం చేసి వీరమరణం పొందిన మహనీయులకు జోహార్పిస్తూ ఘనంగా ముందుకు సాగారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భిన్నత్వంలో ఏకత్వం తో కలిసిమెలిసి ఐకమత్యంగా ఇలాంటి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మరెన్నో జరుపుకోవాలని యువకులు పిలుపునిచ్చారు.

# స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా :

(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు,15)



నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో శనివారం పాఠశాల యందు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిర్జా కరీముల్లా పథకావిష్కరణ కార్యక్రమం నిర్వహించి శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు ఉపన్యాస కార్యక్రమాలు నిర్వహించి చక్కగా తెలుగు హిందీ ఉర్దూ భాషల్లో మాట్లాడారు. పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని" రుక్సాన బేగం "కరాటే రాష్ట్రస్థాయిలో భాగస్వామ్య లో ద్వితీయ స్థానంలో ప్రశంసా పత్రము మరియు సిల్వర్ షీల్డ్ అందుకున్నారు. విద్యార్థి ప్రతిభకు పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థులకు ఆట పోటీలు నిర్వహించి వారికి బహుమతుల బట్టలకు ప్రత్యేకంగా విచ్చేసిన గ్రామ ఉపసర్పంచ్ కాజా చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ముస్లిం పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధులను మరువరాదు :

## ఉద్యమకారుల గుర్తింపు కమిటీ చైర్మన్ కేశవరావు:

హైదరాబాద్ కరస్పాండెంట్ : ( అక్షర కలం, ఆగస్టు 15,)

దేశ స్వాతంత్రం కోసం త్యాగాలు చేసిన త్యాగదనులను, సమరయోధులను తెలంగాణ మరువరాదని ఉద్యమకారుల గుర్తింపు కమిటీ చైర్మన్ కేశవరావు పేర్కొన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరుల స్మారకం వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేశవరావు హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్రం అందించిన త్యాగదనులను మరువరాదన్నారు. అదేవిధంగా తెలంగాణ సాధనలో భాగంగా అమరులైన వారిని స్మరించుకున్నారు. కార్యక్రమంలో కమిటీ చైర్మన్ తో పాటు సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం, రాములు నాయక్, శోభన్ రెడ్డి, లతో పాటు ఉద్యమ నేతలు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955